


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 20-10-2019 | VIJAYABHANU DAILY ⁕ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 35 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## టమాటా రైతు సమస్యలపై సీఎం జగన్ సమీక్ష

- రైతులు ఇబ్బందులు పడకూడదు
- ధరలు తగ్గకుండా వేలం పాట నిర్వహించాలి
- ముఖ్యమంత్రి జగన్ ఆరా



అమరావతి : తక్షణమే మార్కెటింగ్ శాఖ నుంచి టమాటా కొనుగోళ్లు మొదలుపెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. దీంతో పత్తికొండ మార్కెట్ యార్డులో టమాటా కొనుగోళ్లు తిరిగి ప్రారంభమయ్యాయి. టమాటా రైతుల సమస్యపై శనివారం ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా టమాటా కొనుగోలులో తలెత్తిన సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ క్రమంలో పండ్లు, కూరగాయలను డీ రెగ్యులేట్ చేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తద్వారా మార్కెట్ ఫీజు లేకుండా.. ఏజెంట్లకు కమిషన్ ఇవ్వకుండా తరువాయి 2లో..

## కర్తార్‌పూర్‌ను పాక్‌కు విడిచిపెట్టడం 'విభజన' నాటి తప్పిదమే



సిర్సా: ఏడు దశాబ్దాలుగా పాకిస్థాన్‌లోని కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారాను ఇండియాతో కలిపే కారిడార్ లేకపోవడంపై కాంగ్రెస్‌ను ప్రధాని నరేంద్ర మోదీ తప్పుపట్టారు. అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలోనే కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారా ఉన్నప్పటికీ దానిని పొరుగుదేశానికి విడిచిపెట్టడం విభజన కాలం నాటి తప్పిదమని ఆయన ఘాటుగా విమర్శించారు. హర్యానాలో సిర్సా జిల్లా ఎల్లెనాబాద్‌లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ ప్రసంగిస్తూ, 70 ఏళ్లుగా నోచుకోని ఈ కారిడార్ ప్రారంభోత్సవాన్ని వచ్చే నెలలో ప్రారంభిస్తున్నామని, దీంతో పవిత్ర కర్తార్‌పూర్ ప్రాంతానికి, భక్తులకు మధ్య దూరానికి తెరపడుతుందని అన్నారు. ఏడు దశాబ్దాలుగా కేవలం బైనాక్యులర్ల ద్వారానే కర్తార్‌పూర్ సాహిబ్ గురుద్వారాను చూడాల్సి రావడం కంటే దురదృష్టం ఇంకేముంటుందని ఆయన ప్రశ్నించారు. 1947లో సరిహద్దును నిర్ణయించిన వాళ్లే దీనికి బాధ్యులని, గురువునూ, భక్తులనూ నాలుగు కిలోమీటర్ల మేర దూరం చేస్తున్నామనే ఆలోచన వారికి రాలేదన్నారు. ఆ తర్వాత కూడా ఆ దూరాన్ని తొలగించే ఆలోచన డెబ్బై ఏళ్లుగా కాంగ్రెస్ చేయలేదని మోదీ విమర్శించారు. కర్తార్‌పూర్ కారిడార్ ప్రారంభోత్సవ ఘట్టాన్ని ప్రపంచ వ్యాప్తంగా సెలబ్రేట్ చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని, ఒక జాతీయ రహదారికి కూడా గురు నానక్ దేవ్ మార్గ్ అనే పేరు పెడుతున్నామని తెలిపారు.

***భారతదేశ సంప్రదాయాలంటే కాంగ్రెస్‌కు లెక్కే లేదు...***

భారతదేశ సంప్రదాయ పట్ల కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీలకు ఏమాత్రం గౌరవం లేదని తరువాయి 2లో..

## వీక్లీ ఆఫ్‌తో పోలీసుల్లో ఆనందాల వెల్లువ

### విధి విధానాల రూపకల్పనకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

### ఏపీ డీజీపీ గౌతం సవాంగ్



అమరావతిః పోలీసు శాఖలో వీక్లీ ఆఫ్‌తో 62,000 కుటుంబాల్లో ఆనందాలు వెల్లివిరిశాయని ఏపీ డీజీపీ గౌతం సవాంగ్ అన్నారు. విధి నిర్వహణలో పోలీసు మరణిస్తే దాదాపు రూ.40 లక్షల బీమా, హోంగార్డులకు రోజువారీ వేతనం రూ.710కి పెంచినట్లు చెప్పారు. ఏపీ పోలీసులకు వీక్లీ ఆఫ్ అమలు చేస్తామని జగన్ సర్కార్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అందుకు సంబంధించి విధివిధానాల రూపకల్పనకు కమిటీని కూడా నియమించింది. కమిటీ నివేదిక మేరకు వీక్లీ ఆఫ్ అమలు చేయాలని తరువాయి 2లో..

## 30మందితో వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధుల జాబితా

తాడేపల్లి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 30మంది సభ్యులతో అధికార ప్రతినిధుల జాబితాను విడుదల చేసింది. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వీరందరినీ అధికార ప్రతినిధులుగా ప్రకటిస్తూ పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జ్, రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి శనివారం కొత్తగా నియమితులైన అధికార ప్రతినిధుల జాబితాను అధికారికంగా వెల్లడించారు. దీంతో ఇప్పటి వరకూ ఉన్న అధికార ప్రతినిధుల పదవులు రద్దయ్యాయి. ఈ జాబితాలో 20 మంది ఎమ్మెల్యేలు, 1 ఎమ్మెల్సీ ఉన్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వర్గాలకు భారీ సంఖ్యలో స్థానం లభించింది.

1. ఉండవల్లి శ్రీదేవి, 2. మేరుగ నాగార్జున, 3. తెల్లం బాలరాజు, 4. రాజన్న దొర, 5. విడదల రజని, 6. ధర్మాన ప్రసాదరావు, 7. కె.పార్థసారథి, 8. జోగి రమేష్, 9. సిదిరి అప్పలరాజు, 10. అదీప్ రాజ్, 11. మహ్మద్ ఇక్బాల్, 12. అంబటి రాంబాబు, 13. గుడివాడ అమర్నాథ్, 14. కిలారు రోశయ్య, తరువాయి 2లో..

## పోలీస్ ఫోటోగ్రాఫర్ వినోద్‌పై మద్యం మత్తులో టీడీపీ యువనాయకుడు దాడి

- తలపై తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చేరిక
- 5వ పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు
- మద్యం వ్యాపార లావాదేవీలే కారణమంటూ ఆరోపణ
- టీడీపీ ఎమ్మెల్యే అండదండలతో రెచ్చిపోతున్న యువనాయకుడు
- గతంలోనూ పలువురిపై దాడి చేయించిన సంఘటనలు
- చిల్లర గ్యాంగ్‌లను పెంచిపోషిస్తున్న యువనాయకుడు



పోలీసు ఫోటోగ్రాఫర్ వినోద్ (ఫైల్‌ఫోటో)

విశాఖ క్రైం/ కంచరపాలెంః నగర పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఫోటోగ్రాఫర్‌గా విధులు నిర్వహిస్తున్న వినోద్ అనే పోలీసు ఉద్యోగిపై గ్రేటర్ విశాఖ 41వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కార్తీక్ అలియాస్ కుట్టా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన కలకలం సృష్టించింది. ఈ సంఘటనతో తీవ్ర గాయాలపాలైన బాధితుడు ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దాడికి పాల్పడిన నిందితుడు కార్తీక్ కుట్టాపై పోలీసులు క్రైం నెం. 475/2019, ఐపిసి 324 సెక్షన్‌లలో కేసు నమోదు చేశారు.

***వివరాల్లోకి వెళితే..***

కంచరపాలెం 41వ వార్డు ఐటిఐ జంక్షన్ గజపతినగర్‌లో నివాసముంటున్న కార్తీక్ అలియాస్ కుట్టా నిన్న మొన్నటి వరకు మద్యం వ్యాపారం చేసేవాడు. అయితే, కార్తీక్ కుట్టా స్నేహితుడైన వినోద్ ఈ మద్యం వ్యాపారంలో భాగస్వాముడైనట్టు స్థానికుల సమాచారం. ఈ తరుణంలో వ్యాపార లావాదేవీలలో భేదాభిప్రాయాలు పొడసూపాయి. ఈ తరుణంలో కంచరపాలెం పోలీసు స్టేషన్ ప్రాంతంలో గల శారదా బేకరీ వద్ద గురువారం రాత్రి కార్తీక్ అలియాస్ కుట్టా, బాధితుడు వినోద్ కలిసి మద్యం మత్తులో మాటామాటా పెరిగి గొడవపడ్డారు. ఈ గొడవ భారీ ఘర్షణకు దారితీసి ఒకరినొకరు కొట్టుకున్నట్టు స్థానికుల సమాచారం.

మద్యం మత్తులో తరువాయి 2లో..



నిందితుడు కార్తీక్ అలియాస్ కుట్టా

### టీడీపీ ఎమ్మెల్యే అండదండలతో మితిమీరుతున్న యువనాయకుడు కార్తీక్ ఆగడాలు

కార్తీక్ అలియాస్ కుట్టా.. ఈ పేరు స్థానిక కంచరపాలెం 41వ వార్డు ఐటిఐ జంక్షన్‌లో 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక స్థానిక ఎమ్మెల్యే అండదండలతో ఈ యువ నాయకుడు చిల్లర గ్యాంగ్‌లను వెంటపెట్టుకుని తన దందాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాడు. వార్డులోని ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ప్రచారం చేసుకుంటూ సదరు ఎమ్మెల్యేకు అన్నీ తానేనంటూ ప్రకటనలు చేసుకుంటూ ఈ ప్రాంతంలో తన మద్యం వ్యాపారాన్ని ప్రారంభించాడు. పలు సందర్భాలలో స్థానిక ఎమ్మెల్యేను ఆహ్వానిస్తూ ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని ప్రజలకు చూపించేందుకు చిన్న చిన్న కార్యక్రమాలకు తరువాయి 2లో..

## అయోధ్య కేసుపై హిందూ, ముస్లిం పార్టీల వినతులు



న్యూఢిల్లీ: ఉగ్ర నిధుల ప్రవాహాన్ని నియంత్రించాల్సి పారిస్‌కు చెందిన ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ పాకిస్తాన్‌ను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై భార్త ఆర్మీ చీఫ్ బిపిన్ రావ్త్ స్పందించారు. ఓ కార్యక్రమంలో తరువాయి 2లో..




## టీడీపీతో బీజేపీ పొత్తు పెట్టుకోదు

### ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ



అమరావతి: టీడీపీతో బీజేపీ ఎప్పటికీ పొత్తు పెట్టుకోదని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తేల్చి చెప్పారు. టీడీపీకి అమిత్‌షా ఎప్పుడో శాశ్వతంగా తలుపులు మూసేశారని ఆయన చెప్పారు.

అవకాశవాద రాజకీయాలతో యూటర్న్‌లు తీసుకుంటూ దేశ రాజకీయాల్లో విలువలను దిగజార్చిన పార్టీ టీడీపీ అని విమర్శించారు. ఏ మొహం పెట్టుకుని పొత్తుకు వెంపర్లాడుతున్నారో చెప్పాలని కన్నా నిలదీశారు.

# పూర్తిగా శిధిలమైన కాజ్‌వే

- రెండు రోజుల్లో మరమ్మతు పనులు పూర్తి చేస్తామని హామీ
- కానరాని అధికారుల జాడ

-200 గిరిజన గ్రామాలకు రాకపోకలకు అంతరాయం



దేవరాపల్లి : ఇటీవలే కురిసిన వరద నీటికి రైవాడ జలాశయం గేట్లు ఎత్తడం తో పొందు ప్రయోగించిన శారదా నది దేవరాపల్లి సమీపంలో ఉన్న కాజ్వే శిధిలమయిన ది దీంతో అనంతగిరి- దేవరాపల్లి గిరిజన గ్రామాలు కు రాకపోక లకు పూర్తిగా అంతరాయం వాటిల్లింది. ఈ విషయమై స్పం దించిన ఆర్అండ్బి అధి కారులు రెండు రోజుల్లో పనులు చేపడతామని నేటికి వారం రోజులు గడిచిన పనులు కానరాలేదు ఇలా ఉండగా శనివారం కురిసిన వరద నీటికి ఆ కాజ్వే పూర్తిగా శిధిలం అయింది.ఇప్పటి వరకు నడిచి వెళ్లిన వారు కూడా ఇప్పుడు ఆ కాజ్వే దాటేందుకు వీలు లేక సుమారు 200 గ్రామాలకు రాకపోకలకు అంత రాయం కలుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి...

వెంటనే కాజ్వే పునర్నిర్మాణ పనులు చేపట్టాలని గిరిజన గ్రామ వాసులు కోరుతున్నారు.

# జాతీయ స్థాయిలో కబడ్డీకి పెరుగుతున్న ఆదరణ

- గ్రామీణ క్రీడాకారులు అందిపుచ్చుకోవాలి
- ఆల్ ఇండియా అమెచ్యూర్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు - కాసాని జ్ఞానేశ్వర్



చోడవరం : కబడ్డీ క్రీడకు జాతీయ స్థాయిలో గతంలో కంటే ఆదరణ బాగా పెరిగిందని, గ్రామీణ క్రీడాకారులు కబడ్డీ క్రీడపై దృష్టిసారించి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆల్ ఇండియా అమెచ్యూర్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. జిల్లాలోని మరో కాణిపాకంగా పేరొందిన చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర్వర స్వామిని శుక్రవారం రాత్రి ఆయన కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నారు. వారికి దేవస్థానం ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్ తదితర అర్చకులచే విశేష పూజలు జరిపారు. అనంతరం కోటవీధిలోని స్థానిక ముది రాజ్ సంఘం, టీడీపి సీనియర్ నాయకులు, ముడుసు గోవింద, ఇందు ఇంటివద్ద స్థానిక మాజీ శాసన సభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్.రాజుతో కలసి విలేఖరులతో మాట్లాడుతూ ఆంధ్రా, తెలంగాణా రెండు తెలుగు రాష్ట్ర క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉన్నాయని, విద్యార్దులు పాఠశాల దశ నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. కబడ్డీ అభివృద్ధికి, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ముదిరాజ్ సంఘం నాయ కులు గుడాల సత్యనారాయణ, సూరంపూడి రఘు, బొబ్బిలి ఈశ్వరరావు, జయ వరపు గణేష్, ఉంద్రు గోవింద్, అనపర్తి శంకర్‌రావు, బొడ్డు జగదీష్, గుడిమెట్ల సత్య నారాయణ ఆయన అభి మానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవాకర్తల (పారా లీగల్ వాలంటీర్ల) నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

పెద్దాపురం : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,రాజమహేంద్రవరం ఆదేశానుసారం పెద్దాపురం కోర్టు పరిధిలో పెద్దాపురం, రంగంపేట, జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో మండల న్యాయ సేవాధికార సంఘం ద్వారా న్యాయ సేవా కార్యకర్తల నియామకానికి దర ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దాపురం న్యాయ సేవాధికార సంఘం చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కె.రత్నా కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెల 25 వతేదీలోపు 2 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో కోర్టు కాంప్లెక్స్ సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## లంకెలపాలెంలో జనసేన అత్మీయ సమావేశం



పరవాడ : లంకెలపాలెం గ్రామం 56వవార్డులో జాగృతి హొటల్ నందు శనివారము సర్వసిద్ధి సన్యాసి రాజు అధ్యక్షతన జనసేన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా సీనియర్ నాయుకులు దుల్ల రాము నాయుడు హజరైన్నారు. అనంతరము ఆయన మాట్లాడుతూ రాబోయే గ్రేటర్ ఎన్నికలకు సిద్ధంగా ఉంటూ ప్రజ సమస్యల పై పోరాడి పార్టీని బలోపేతం చేయాలని జనసైనికులుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కింతాడా ఈశ్వరావు, మడక త్రినాద్, వాసు, రమేష్, బ్రమాయ్యా, శ్రీను జన సైనికులు తదితరులు పాల్గొన్నారు

## టీచర్స్ హెల్త్ గ్రూప్ సభ్యులు పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

భీమునిపట్నం: శనివారం తగరపువలస కొత్తపేటకు చెందిన మలిరెడ్డి గీతాంజలి కి వైద్యం నిమిత్తం టీచర్స్ హెల్త్ గ్రూప్ సభ్యులు ఇరవై ఎనిమిది వేల రూపాయులు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా టీచర్స్ హెల్త్ గ్రూప్ సభ్యులు చెట్టి సింహాచలం మాట్లాడుతూ నెల కి వంద రూపాయులుతో సేవా అద్భుతాలు సృష్టిస్తున్న టీచర్స్ హెల్త్ గ్రూప్ సభ్యుడిని అయినందుకు అనందం గా ఉన్నాదని అందరూ చేయి కలిపి ఒక పేద విద్యార్థిని కాపాడినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ముత్యాలరావు,సుజాత కుమారి, ఎ శ్రీనివాసరావు, రమాదేవి, రామకృష్ణ పాల్గొన్నారు.

## 30మందితో వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధుల జాబితా

( మొదటి పేజీ తరువాయి )

15. జక్కంపూడి రాజా, 16. అబ్బయ్య చౌదరి, 17. మల్లాది విష్ణు, 18. కాకాని గోవర్ధనరెడ్డి, 19. జి.శ్రీకాంత్ రెడ్డి, 20. భూమన కరుణాకర్ రెడ్డి, 21. ఆనం రామనారాయణ రెడ్డి, 22. బత్తుల బ్రహ్మానందరెడ్డి, 23. నారమల్లి పద్మజ, 24. కాకమాను రాజశేఖర్, 25. అంకంరెడ్డి నారాయణ మూర్తి, 26. నాగార్జున యాదవ్, 27. రాజీవ్ గాంధీ, 28. కె.రవిచంద్రారెడ్డి, 29. ఈదా రాజశేఖర్ రెడ్డి, 30. పి.శివ శంకర్ రెడ్డి,.

మొదటి పేజీ తరువాయి

## టమాటా రైతు సమస్యలపై సీఎం జగన్ సమీక్ష

రైతులు అమ్ముకోవచ్చని వివరించారు. ఈ నేపథ్యంలో ఏజెంట్లు టమోటా కొనుగోలు నిలిపేశారని పేర్కొన్నారు. పత్తికొండ మార్కెట్లో కాకుండా మార్కెట్ బయటకు వచ్చి అమ్మితేనే కొంటామని ఏజెంట్లు రైతులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని సీఎం జగన్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే మార్కెట్లో మాత్రమే తాము అమ్ముతామని రైతులు ఏజెంట్లకు స్పష్టం చేశారని వెల్లడించారు. ఈ క్రమంలో ఏది ఏమైనా రైతులు ఇబ్బందులు పడకూడదని సీఎం జగన్ అధికారులతో పేర్కొన్నారు. మార్కెట్లో పరిస్థితులను సరిదిద్దడానికి తగిన చర్యలు తీసుకుని వెంటనే మార్కెటింగ్ శాఖ నుంచి కొనుగోళ్లు మొదలుపెట్టాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్ ఆదేశాలతో పత్తికొండ మార్కెట్‌యార్డులో టమాటా కొనుగోళ్లు తిరిగి ప్రారంభమయ్యాయి. ధరలు తగ్గకుండా వేలంపాటలో పాల్గొంటూ మార్కెటింగ్ శాఖ అధికారులు సైతం పాల్గొంటున్నారు. ఇక ఉదయం నుంచి 50 టన్నుల టమాటా అమ్ముడుపోయింది. ఇందులో ధరల స్థిరీకరణ నిధి కింద 5 టన్నుల వరకూ మార్కెటింగ్ శాఖ అధికారులు కొనుగోలు చేశారు. దీంతో ప్రస్తుతం వ్యాపారస్తులు సైతం ముందుకు వచ్చి టమాటాను కొనుగోలు చేస్తున్నారని మార్కెటింగ్ శాఖ కమిషనర్ ప్రద్యుమ్న వెల్లడించారు. అదే విధంగా రైతులను ఇబ్బందులకు గురిచేసిన ఏజెంట్లపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.

## పోలీసులకు ఏపీ డీజీపీ శుభవార్త

గతంలోనే నిర్ణయం తీసుకుంది. అయితే ఇప్పుడు తాజాగా ఏపీ పోలీసులకు మరో సౌకర్యం అందుబాటులోకి రానుంది. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏపీ డీజీపీ గౌతం సవాంగ్ పోలీసులకు మరో శుభవార్త తెలియజేశారు. ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న వీక్లీ ఆఫ్‌కు సంబంధించి మొబైల్ యాప్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఆ యాప్ ద్వారా వీక్లీ ఆఫ్‌ను తెలుసుకోవచ్చన్నారు. పోలీసు శాఖలో వీక్లీ ఆఫ్‌తో 62,000 కుటుంబాల్లో ఆనందాలు వెల్లివిరిశాయన్నారు. ఈ యాప్ ద్వారా సెలవులో ఉన్న సిబ్బంది, విధుల్లో ఎంతమంది సిబ్బంది ఉన్నారనే విషయం తెలుసుకోవడం సులువవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డీజీపీ సవాంగ్ మాట్లాడుతూ అమర వీరుల సంస్మరణ సందర్భంగా చేపట్టనున్న కార్యక్రమాలను తెలియజేశారు. అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని డీజీపీ కొనియాడారు. ఈ వారం పాఠశాల విద్యార్థులకు పోలీసుల సేవలు తెలియజేసేలా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. రహదారి భద్రత, సిటిజన్ సెంటర్ సర్వీస్, డ్రోన్స్, టెక్నాలజీ పోలిసింగ్, డయల్ 100 , క్లూస్ టీమ్స్, ఆయుధాలపై అవగాహన కల్పించామన్నారు. పోలీసు శాఖలోనూ సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. పోలీసు కుటుంబాల ఆరోగ్యం కోసం ఆరోగ్య భద్రత స్కీమ్ ఉపయోగపడుతుందని డీజీపీ చెప్పారు. విధి నిర్వహణలో మరణిస్తే దాదాపు రూ.40 లక్షల బీమా అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే ఒక్క మన రాష్ట్రంలోనే ఇది అమలవుతోందన్నారు. హోంగార్డ్సుకు రోజు వేతనం రూ.710కి పెంచినట్లు చెప్పారు. హోంగార్డులకు ప్రయోజనం చేకూర్చేలా వివిధ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు డీజీపీ వివరించారు.

**నేను పబ్లిక్ సర్వెంట్‌ని..**
**ఎవరో రాగానే కలవలేదు అంటే ఎలా?**

పోలీసులపై పొలిటికల్ లీడర్‌లు చేసే స్టేట్మెంట్లు పట్టించుకోనవసరం లేదు. నేను పబ్లిక్ సర్వెంట్‌ని, నన్ను కలవడానికి వచ్చిన వారిని తప్పకుండా కలుస్తాను. దురదృష్టవశాత్తు మీటింగ్‌ల వల్ల ఏదో ఒకరోజు ఆఫీస్‌లో లేకపోతే.. దానికే డీజీపీ అందుబాటులో ఉండరు అంటే ఎలా అని డీజీపీ గౌతమ్ సవాంగ్ వివరణ ఇచ్చారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలలో డీజీపీ గౌతమ్ సవాంగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జపుకుంటున్నాం. అమరలైన పోలీసుల త్యాగాలు మరువలేనివి. గత వారం రోజులుగా పోలీసుల సేవలు తెలియపరిచేలా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించాం. 2511 పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చిన 1,81,315 మంది విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమాలలో పాల్గొన్నారు. రహదారి భద్రత, సిటిజన్ సెంటర్ సర్వీస్, డ్రోన్స్, టెక్నాలజీ పోలిసింగ్, డయల్ 100, క్లూస్ టీమ్స్, ఆయుదాల వంటి వాటి గురించి తెలియజేశాం. పోలీసు అమరవిరుల స్మరణ దినం సందర్భంగా 10,513 మంది పోలీసులు, ప్రజలు రక్తదానం చేశారు.

## కర్తార్‌పూర్‌ను పాక్‌కు విడిచిపెట్టడం 'విభజన' నాటి తప్పిదమే

మోదీ ఆరోపించారు. దేశ సంస్కృతి, సంప్రదాయలను ఏరోజూ కాంగ్రెస్ గౌరవించలేదన్నారు. ఆరాధానా స్థలాల విషయంలో అనుసరిస్తున్న వైఖరినే జమ్మూకశ్మీర్ విషయంలోనూ ఆ పార్టీ అనుసరించిందని, కశ్మీర్ సమస్యను మరింత జఠిలం చేసిందే కానీ పరిష్కారం కోసం చిత్తశుద్ధితో ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని ప్రధాని ఆరోపించాయి

## పోలీస్ ఫోటోగ్రాఫర్ వినోద్‌పై మద్యం మత్తులో టీడీపీ యువనాయకుడు దాడి

ఉన్న కార్తీక్ అలియాస్ కుట్టా తీవ్ర అసహనానికి గురై పక్కనే ఉన్న కర్రతో వినోద్ తలపై బలంగా కొట్టడంతో తీవ్రగాయాలపాలై అపస్మారక స్థితిలో కుప్పకూలిపోయారు. అక్కడేఉన్న స్నేహితులు ఇది గమనించి వెంటనే వినోద్‌ను రామ్‌నగర్‌లో ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వినోద్ తలకు తీవ్ర గాయాలు కావడంతో వైద్యులు చికిత్సనందజేశారు. ఈ మేరకు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందడంతో మద్యం మత్తులో దాడి చేసి తీవ్రగాయాలకు గురిచేసిన కార్తీక్ అలియాస్ కుట్టాపై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపడుతున్నట్టు కంచరపాలెం పోలీసులు తెలియజేశారు.

నిర్వహించేవాడు. దీనిని ప్రచారం చేసుకుంటూ స్థానిక యువనాయకుడిగా స్థిరపడ్డాడు. అయితే, ఈ యువ నాయకుడు చేసిన పలు కార్యక్రమాలకు కొంతమంది యువకులను కూడగట్టుకుని వారికి పార్టీల పేరుతో ఆహ్వానిస్తూ ఐటిఐ జంక్షన్, కంచరపాలెం, శారదా బేకరీ తదితర ప్రాంతాలలో తన బలాన్ని స్థానికంగా నిరూపించుకునే వాడు. పలు సందర్భాలలో ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న శారదా బేకరీ వద్ద కార్తీక్ అనుచరులు పలు వేడుకలను పురస్కరించుకుని మద్యం సేవిస్తూ నానా యాగీ చేసేవారు. ఈ సందర్భంలో కొద్ది రోజుల క్రితం కుట్టా అనుచరులు శారదా బేకరీ వద్ద మద్యం సేవించి స్థానికులకు ఇబ్బందులపాలుచేస్తున్నారనే ఆరోపణలతో అప్పట్లో కంచరపాలెం పోలీసులు వీరిపై చిన్న చిన్న కేసులు నమోదు చేయడం పరిపాటే. ఇప్పటికైనా సదరు పోలీసు అధికారులు కార్తీక్ అలియాస్ కుట్టాపై నిఘా ఉంచి తాను చేస్తున్న దందాలకు అడ్డుకట్టవేయాలని స్థానికులు కోరుతున్నారు.

## అయోధ్య కేసుపై హిందూ, ముస్లిం పార్టీల వినతులు

పాల్గొన్న ఆయన ఈ అంశంపై స్పందిస్తూ.. ఎఫ్ఏటీఎఫ్ నిర్ణయంతో పాకిస్తాన్‌పై ఒత్తిడి పెరిగింద్నారు. ఇక ఆ దేశం తప్పనిసరిగా ఉగ్రవాద నియంత్ర్ణ్ణు చర్య్ణు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. శాంతి స్థాప్న నెల్కొల్పేందుకు పాక్‌తో క్లిసి ప్నిచేస్తామ్నారు. ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్ట్‌లో ఉండ్డం అంటే.. అది ఏ దేశానికైనా న్ష్టే అన్నారు బిపిన్ రావ్త్. ఉగ్రవాద వ్యతిరేక చర్యలు చేపట్టడంలో పాకిస్తాన్ విఫలమవ్వడంతో ఎఫ్ఏటీఎఫ్ 2018లో గ్రేలిస్ట్‌లో చేర్చింది. మనీ లాండరింగ్‌ను అరికట్టడంలో, ఉగ్రవాదులకు నిధులు అందకుండా చూడటం కోసం కఠిన చట్టాలను అమలు చేయడంలో విఫలమైన దేశాలను ఎఫ్ఏటీఎఫ్ గ్రే లిస్టులో చేర్చుతుందన్న విషయం తెలిసిందే. పాకిస్తాన్‌కు ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్స్ గతంలో 27 పాయింట్లతో కూడిన యాక్షన్ ప్లాన్ సూచించింది. అందులో కేవలం ఐదింటిలో మాత్రమే పాక్ పనితీరు సంతృప్తికరంగా ఉండటంతో.. ఇమ్రాన్ సర్కార్‌కు తాజాగా నాలుగు నెలల గడువు ఇచ్చింది. గడువులోగా ఉగ్రవాదంపై సరైన చర్యలు తీసుకోకపోతే బ్లాక్ లిస్టులో ఉంచుతామని శుక్రవారం నాటి ప్రకటనలో హెచ్చరించింది. 2020 ఫిబ్రవరి వరకు సమయమిస్తున్నట్టు పేర్కొంది.

## శిథిలావస్థకు చేరిన కార్యాలయ భవనం



పెద్దాపురం : పెద్దాపురం మున్సిపాలిటీకి చెందిన ఐడిఎస్ఎమ్ టి- కమర్షియల్ కాంప్లెక్స్ భవనంలో గల అదనపు సమాచార పౌర సంబందాధికారి కార్యా లయాన్ని శనివారం పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్ పరిశీలించారు. కార్యాలయం భవనం శిథిలావస్థకు చేరడంతో కార్యాలయంనకు వచ్చే పాఠకులకు మరియు మీడియా ప్రతినిధులకు ఇబ్బందికరంగా వున్న దృష్ట్యా గతంలో మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఆమేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్ కార్యాలయాన్ని ఎఇ బ్రహ్మ తేజతో కలిసి పరిశీలించి, పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

## ముగిసిన మొదటి విడత గురువులకు శిక్షణ... నిష్ఠా కార్యక్రమం ...



యానాం : విద్యార్థుల ఉజ్వల భవితకు బాటలు వేసేందుకు దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ నిర్ణయించింది. నిష్ఠా (నేషనల్ ఇనిషియేటివ్ ఫర్ స్కూల్ హెడ్స్, టీచర్ ఝూలిస్టిక్ అడ్వాన్స్ మెంట్స్) పేరిట ప్రత్యేక పథకాన్ని ప్రారంభించి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కలిపి సుమారు 42,00,006 శిక్షణ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం యానాం విద్యాశాఖ పరిధిలో ఉన్న ఉపాధ్యాయు లందరికి సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో పుదుచ్చేరీ ఆరోగ్య శాఖామంత్రి మల్లాడి కృష్ణారావు గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఐదు రోజులు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం శనివారం సాయంత్రంతో మొదటి బ్యాచ్ ముగియనున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మీనా, ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాద్, సర్వశిక్షాభియాన్ ఎడిపిసి కమిడి ప్రభాకర్‌రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పరిపాలనాధికారి మాట్లాడుతూ వివిధ అంశాలలో, బోధనా పద్ధతులలో రాబోయో కాలంలో వచ్చే అదునూతన అంశాలలో పూర్తిస్థాయిలో సన్నద్ధం కావలసిన అవసరం ఉపాధ్యాయులకు ఉందని ఆయన అన్నారు.

**ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం లక్ష్యం** : విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన పెంపు వారిని సంపూర్ణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం, శిక్షణాంశాలు : 1. చక్కగా చదువకోవడం, ఆరోగ్యంగా ఉండంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం. 2. గ్రంథాలయ, పర్యావరణ, యువజన క్లబ్బుల నిర్వహణ, పెరటి తోటల పెంపకం. 3. నాయకత్వ లక్షణాలను అలవర్చడం... 4. కృత్రిమ మేథ, వృత్యంత శిక్షణ, పర్యావరణంపై అవగాహన పెంపు 5. ఫోక్సో చట్టం, దివ్యాంగుల హక్కులతోపాటు, లైంగిక వేధింపులకు గురి కాకుండా పిల్లలకు అవగాహన కల్పించడం. ఈ శిక్షణ కార్యక్రమానికి డిల్లీ వెళ్ళిన స్టేట్ రీసోర్స్ పర్సన్ పంపస లక్ష్మణ ప్రవీన్, కీ రిసోర్స్ పర్సన్లు నున్నా సురేష్ కుమార్... పెసల జయరామయ్య, సిహెచ్ వి శ్రీరామ్, కె.వి. సుబ్బారావు, వి. వి.వెంకటకృష్ణలు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరిస్తున్నారు.

ఈ శిక్షణ కార్యక్రమం రెండవ బ్యాచ్ 21.10.2019 సోమవారం నుంచి 25.10.2019 శుక్రవారం వరకు జరగనుంది. ఈ కార్యక్రమంలో గా సుమారు 215 మంది ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్వశిక్షా లభియాన్ సిబ్బంది పువ్వల రాజారామ్ మోహనరావు, పిల్లి.. రుద్రరామగోపాల్, శీలం ప్రసాద్ వరలక్ష్మీ, జ్యోతి, రాంబాబు, శ్రీను, గణేష్, మానస తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివ,రామ,సాయి దేవాలయాల శంకుస్థాపన



తాటిచెట్ల పాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 33వార్డు రెడ్డి తాటిచెట్లపాలెంలో శ్రీశ్రీశ్రీ రామ బాలభక్త రామ మందిరము ప్రదేశంలో నూతనముగా నిర్మించబోయే శ్రీ శివ,రామ,సాయి దేవలయముల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వై.యస్.ఆర్.కాంగ్రెస్,పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, ఈ కార్యక్రమంలో బానాల శ్రీను,గొంప గోవింద రాజు,యడ్ల శ్రీనివాసరెడ్డి,బోర వర శంకరరెడ్డి, దుప్పలపూడి శ్రీనివాసరావు,పైడి రమణ ,గంగా మహేష్,పట్నాయక్, సుభాషిణి, ప్రసాద్,గోపి,ఖాదర్,కె.చిన్నా,తదితరులు పాల్గొన్నారు.

# వియంఆర్డీఏ అధ్వర్యంలో నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలు

- విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు
- ప్రవేశం ఉచితం 16 ఏళ్ల లోపు వారంతా ఆహ్వానితులే
- వియంఆర్డీఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు



సిరిపురం: నవంబర్ 14 న పండిట్ జవహరలాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వియంఆర్డీఏ అధ్వర్యం లో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు వియంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నవంబర్ 12, 13 తేదీలలో వియంఆర్డీఏ బాలల ప్రాంగణం నందు ఉదయం 10 గంటల నుండి విద్యార్ధిని విద్యార్థులకు పలు పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు . స్పెల్ బీ, డ్రాయింగ్, జానపద, శాస్త్రీయ నృత్య పోటీలు, క్విజ్, వక్తృత్వ , వ్యాసరచన అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్పెల్ బీ , డ్రాయింగ్ జూనియర్, సీనియర్ విభాగాలలో జరుగుతుందని, గ్రూప్ డాన్స్ పోటీలు బృందాల వారీగా జూనియర్స్ కు సీనియర్స్ కు కలిపి జరుగుతుందని అన్నారు. గ్రూప్ డాన్స్ కు గ్రూపులో 10 మంధి లోపల వుండాలని స్పష్టం చేశారు 7వ తరగతి వరకు జూనియర్స్ గాను, 8,9,10 వ తరగతుల వారు సీనియర్స్ గాను భావించడం జరుగుతుందన్నారు. వక్తృత్వ పోటీలో సీనియర్స్ విభాగం లో 2020 నాటికి ప్లాస్టిక్ రహిత విశాఖ బీచ్ క్లీనింగ్ పై ప్రత్యేక దృష్టి అనే అంశం పై ఉంటుందని అన్నారు. అదే విధంగా వ్యాస రచన పోటీలో సీనియర్స్ కు సోషల్ మీడియా దాని ప్రభావం అనే అంశాలపై పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ రెండు రోజులు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు 14వ తేదీన జరిగే ముగింపు సదస్సు లో బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. ప్రవేశం ఉచితమని, ఈ పోటీల్లో పాల్గొన దలిచిన విద్యార్ధిని విద్యార్థులు నవంబర్ 5వ తేదీ లోగా చిల్డ్రన్ అరెనా నందు సాయంత్రం 5 గంటల లోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. పోటీల్లో పాల్గొనే ప్రతి ఒకరికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్లను, విజేతలకు విన్నర్ సర్టిఫికేట్లతో పాటు బహుమతులను ముఖ్య అతిధులు, ఉన్నతాధికారులచే అందజేయడం జరుగుతుందని అన్నారు . ఇతర విరాలకు 9989923449, 9491322212, 9666642988 నంబర్లను సంప్రదించాలని అన్నారు.

# గీతంలో యుబిఐ విజిలెన్స్ వారోత్సవాలు



సాగరనగర్: విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలలో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) శనివారం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యుబిఐ ఫీల్డ్ జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు హజరయ్యారు. విజిలెన్స్ వారోత్సవాలు సందర్భంగా రుషికొండ ప్రాంతంలో మరియు గీతం ఆవరణలో మొక్కలను నాటిరు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా గీతం విద్యార్ధి వ్యవహారాల విభాగం నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలకు యుజిఐ ఫీల్డ్ జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిలేని సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

కార్యక్రమంలో యబిఐ డిప్యూటీ జోనల్ విభాగం అధిపతి బెంగుళూరు కె.ఎస్.ఎన్.మూర్తి, యుబిఐ రీజనల్ అధిపతి అజయ్ కుమార్, విశాఖ యుబిఐ "విజిలెన్స్ అవగాహన వీక్" డిప్యూటీ రీజనల్ విభాగం అధిపతి నారాయణ, వివిధ యుబిఐ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

# బాలల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ చిల్డ్రన్స్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణ**

**పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీని వాస రావు**



విశాఖపట్నం : బాలల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు అన్నారు. శనివారం ఉదయం విశాఖలోని తన కార్యాలయంలో శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ డిసెంబర్ 12,13,14తేదీలలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లా చిల్డ్రన్ ఫెస్టివల్ 2019 పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి బాలల విద్య, ఆరోగ్యం, సంక్షేమం లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాల స్థాయిలో బాలల మేధో శక్తి, సహజ ప్రజ్ఞలను గుర్తించి వారి అభ్యున్నతికి శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న బాలల సంబరాలు ఎంతో అవసరమన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తమ ప్రభుత్వం చేయూతను ఇస్తుందన్నారు. బాలలు, విద్యాసంస్థలు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. జిల్లాల స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వేలాది మంది విద్యార్థుల ప్రతిభ ప్రస్ఫుటం చేసే వేదికగా నిలుస్తోందన్నారు. సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది వేదుల సోమేశ్వర రావు మాట్లాడుతూ డిసెంబర్ 12 నుంచి మూడు రోజుల పాటు విజయనగరం జిల్లా ఎల్‌కోట మండలం,కొత్తవలస దగ్గర శ్రీరాంపురం గ్రామంలో ఈ వేడుకలను నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఉచిత ప్రవేశం, భోజన సదుపాయాలకు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమాన్ని సంస్థ అద్యక్షులు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు, ట్రస్టీ వడ్లమాని శేషావతారంలు పర్యవేక్షిస్తారు.

సంస్థ కార్యదర్శి కె.మధురవాణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వివిధ జిల్లాల నుంచి వేలాది మంది విద్యార్థులు హాజరవుతున్నారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా లలిత కళలు, రచనా సామర్థ్యం, భావ వ్యక్తీకరణ, మాతృభాషపై పట్టు, విజ్ఞానం, వినోదం, విలువలు, నైపుణ్యం, దేశభక్తి కలిగించే విధంగా 12 అంశాల్లో 36 విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు.



*రాష్ట్రంలో 11 లక్షల 50 వేల మంది అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు వందల అరవై ఐదు కోట్ల రూపాయలు మొదటి విడతగా విడుదల చేశారని పదివేల రూపాయలు డిపాజిట్ చేసిన వారికి ముందుగా చెల్లింపులు చేస్తారని నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేశ్ ఆధ్వర్యంలో జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన విజయభాను ప్రతినిధితో మాట్లాడారు.*

# సిఎస్ఇఐపి కేంద్రం సంచాలకునిగా ఆచార్య కె.జాన్

**అభినందించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి**



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ కేంద్రం సంచాలకునిగా హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగం ఆచార్యులు కె.జాన్ నియమితులయ్యారు. శనివారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఉత్తర్వులను ఆచార్య కె.జాన్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ కేంద్రం సేవలను విస్తృతం చేస్తూ, విభిన్న అంశాలపై పరిశోధనలు జరిపే దిశగా నడిపించాలన్నారు.

# హాస్టల్స్ వార్డెన్లుగా రమేష్‌బాబు, ముని స్వామిల నియామకం

**అభినందించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి**





ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల హాస్టల్స్ చీఫ్ వార్డెన్‌గా మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగం ఆచార్యులు కె.రమేష్ బాబు నియమితులయ్యారు. శనివారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ రమేష్‌బాబుకు ఉత్తర్వులను అందజేశారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయం జి.ఎం.సి బాలయోగి పరిశోధకుల వసతిగృహం చీఫ్ వార్డెన్‌గా స్టాటస్టిక్స్ విభాగం ఆచార్యులు బి.మునిస్వామిని నియమించారు. ఉదయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదర రెడ్డి సమక్షంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఉత్తర్వులను ఆచార్య మునిస్వామికి అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో ఆనంద్‌కు డాక్టరేట్

ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి గొందేశి ఆనంద్‌కు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ ఆచారుఏ్యలు కె.రమా సుధ, డాక్టర్ ఆర్.విజయ శాంతిల సంయుక్త పర్యవేక్షణలో ' డిజైన్ ఆఫ్ ఫంక్షనల్ అబ్జర్వర్ బేస్డ్ టైప్ 2 ఫజీ లోడ్ ఫ్రీక్వెన్సీ కంట్రోలర్ ఫర్ పవర్ సిస్టమ్స్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. శనివారం సాయంత్రం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ ఉత్వర్వులను ఆనంద్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆనంద్‌ను విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

# నిలకడగా రైవాడ నీటిమట్టం



దేవరాపల్లి :- రైవాడ జలాశయం లోకి వరద నీరు కొనసాగుతుంది. జలాశయంలోకి 410 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరడంతో ప్రస్తుతం 7వ నెంబర్ వరద గేటు నుంచి 250 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం అత్యధిక నీటిమట్టం 114 మీటర్లు కాగా శనివారం నాటికీ 113.45 మీటర్ల వద్ద నిలకడగా ఉంది. అలాగే జలాశయం నుంచి జి వి ఎం సి కి 50 క్యూసెక్కులు నీరు యధావిధిగా విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ ఎ ఈ జి. కార్తీక్ తెలిపారు. కాగా శనివారం ఉదయం నుంచి మండలంలో ఓ మోస్తరు వర్షం కురిసింది.



గ్రేటర్ విశాఖ 27వ వార్డు కృష్ణా గార్డెన్‌లో యుజిడి పొంగి పోయింది. దగ్గరుండి యుజిడి అధికారులు నాయుడు, సారిపిల్లి రాజు, వార్డు అధ్యక్షుడు బాపు ఆనంద్ సమస్యను పరిష్కరించారు.

# కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం: కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 33వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నేడు నిర్వహించ నున్నట్లు ఫౌండేషన్ చైర్మన్,మేనేజింగ్ ట్రస్టీ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు.
స్థానిక చిన్న బజార్, డచ్ రోడ్డు లో ఉన్న తమ ఇంటి వద్ద ఉదయం మెడికల్ క్యాంపు ~~ఉదయం 9.30 నుంచి 12.30 వరకు~~ నిర్వహించనున్నట్లు తెలిపారు. హోమియో మందులు చిన్న పిల్లలుతో సహా అన్ని వయసులవారు ఈ మందు వాడవచ్చునని చెప్పారు. ఈ అవకాశాన్ని భీమిలి ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9849581826 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

# విశాఖ భూసమస్యలపై అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం వేయాలి

**ఇళ్ల క్రమబద్దీకరణకు జీఓ విడుదల చేయాలి**

**డిడిలు కట్టినవారికి అన్యాయం చెయ్యొద్దు**

**గతంలో పట్టాలిచ్చినవారికి ఎలియనేషనకు అనుమతి ఇవ్వాలి**

**గాజువాక ఇనాం భూసమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**



విశాఖపట్నం: విశాఖ నగర ప్రజలు అనేక భూసమస్యలతో దీర్ఘకాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచగ్రామాల భూసమస్య, గాజువాక ఇనాం భూసమస్య, భూముల అక్రమంగా ఆక్రమణలు, పేదల ఇళ్ళకు పట్టాలు, ఇచ్చిన వాటికి ఎలియనేషన్ ఇవ్వకపోవడం, గతంలో ఇళ్ళు మంజూరు అయిన వారికి ఇళ్ళు ఇవ్వరనే భయాంధోళనలు, పేదల ఇళ్ళ నిర్మాణాలు ఆగిపోవడం - యివన్ని విశాఖ నగర ప్రజలను తీవ్ర కలవర పెడుతున్నాయి. వీటన్నింటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షరాజకీయపార్టీల సమావేశం జరిపి వెంటే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖ నగర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

నగరాల్లో పేదల ఇళ్ళను క్రమబద్ధీకరించేందుకు త్వరలో జీఒ విడుదల చేస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. గత ప్రభుత్వంలో విడుదల అయిన జీఒల ప్రకారం కాలువలు, గెడ్డలు, చెరువులు తదితర అభ్యంతరాల పేర సుమారు 10వేల మంది పేదల ఇళ్ళు క్రమబద్ధీకరించలేదు. రాష్ట్రప్రభుత్వం వీరందరికి పట్టాలిచ్చేలా తగిన వి[redacted]గా జీఒ ఇవ్వాలని భారత కమ్యూనిస్టుపార్టీ(మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖ నగర [redacted] కమిటీ కోరుచున్నది. అలాగే చంద్రబాబు ప్ర[redacted]త్వం పేదలకు ఇచ్చిన పట్టాలు ఎలియనేషన్‌కి 2 ఎళ్ళ పరిమితి విధించారు. నేటికి [redacted] వీరి పట్టాలు ఎలియనేషన్‌కు ప్రభుత్వం జీఒ ఇవ్వలేదు. వెంటనే పేదల పట్టాలు భూరిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ జరిగేలా జీఒ ప్రభుత్వం విడుదల చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. గత ప్రభుత్వంలో ఇళ్ళలబ్దిదారులు గా గుర్తించబడి డిడిలు కట్టిన వారికి ఇల్లు ఇవ్వరనే ప్రచారం జరుగుచున్నది. కొంతమందికి డిడిల ఎమౌంట్ తిరిగి ఇస్తున్నట్లు తెలుస్తున్నది.ఇప్పుడు తాజాగా ప్రకటించిన లక్షా 85వేల మంది ఇళ్ళు లేని లబ్దిదారుల లిస్టులో అనేక అవకతవకలు ఉన్నాయి. వీటిని సరిచేయాలని కోరుచున్నాం. పంచగ్రామాల భూసమస్య పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం శారదాపీఠం చుట్టూ ప్రదక్షిణలు చేయడం సిగ్గుచేటు. గత తెలుగుదేశం ప్రభుత్వం వలే ఈ ప్రభుత్వం తీరుకూడా ఈ సమస్యపై ఉంది.సమస్యను జఠిలం చేసేలా ఉంది. ఈ సమస్యకు రాజకీయ పరిష్కారమే సరైంది. కనుక ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. వెంటనే నిర్మాణాలకు, రిపేర్లకు అవకాశం ఇవ్వాలి.

గత ప్రభుత్వం తన పార్టీ భూఆక్రమణ దార్లను రక్షించేలా చేసింది. జగన్ మోహన్ ప్రభుత్వం కూడా అదేదారిలో నడుస్తున్నట్లు అని పిస్తున్నది.వీరి కుటిల రాజకీయాల వల్ల ప్రజలు నష్టపోతున్నారు. ప్రభుత్వ భూములు రాజకీయ కబ్జాకోరుల చేతుల్లో చట్టబద్దంగా మారిపోతున్నాయి.

## అప్పన్నను దర్శించుకున్న మంత్రి ముత్తం శెట్టి

**అనంతరం సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం ప్రారంభం**



సింహాచలం: సింహగిరిపై వేంచేసి ఉన్న సింహాద్రి అప్పన్నని శనివారం నాడు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివా సరావు దర్శించుకున్నారు. సింహగిరి చేరుకున్న ఆయనకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం వెంకటేస్వ రరావు ఘనస్వాగతం పలికారు. అర్చకస్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. కప్పస్థంభం ఆలింగనం అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు.అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసారు. అనంతరం కొండద్రిగువున నూతనంగా నిర్మించిన కాంప్లెక్స్ లోభక్తుల సౌకర్యార్థం నిర్మించిన సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారుఈ కార్యక్రమంలో ఆయన వెంట 72వ వార్డు వైకాపా అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, నడింపల్లి ఆంజనేయ రాజు గంట్ల కిరణ్, ఎర్ర వరంబాబు, కర్రి సత్తిబాబు, దాసరి కనకరాజు, రచ్చ ఆనంద్ వర్మ కిషోర్ రెడ్డి మంథా కళిబాబు ఇతర వైసీపీ నాయకులు అయనవెంట ఉన్నారు.

# బ్యాడ్ లైట్‌తో ఆట రద్దు!




రాంచీ: దక్షిణాఫ్రికాతో మూడో టెస్టు తొలి రోజు ఆటలో మరింత ఆధిక్యాన్ని సాధించాలనుకున్న టీమిండియాకు నిరాశే ఎదురైంది. బ్యాడ్ లైట్ కారణంగా మ్యాచ్‌ను నిలిపివేశారు. ఇక మ్యాచ్ తిరిగి కొనసాగించేందుకు వాతావరణం అనుకూలించే అవకాశం లేకపోవడంతో ఈరోజు ఆటను నిలిపివేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. ఈ రోజు కేవలం 58 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఇంకా దాదాపు 32 ఓవర్లు ఆడాల్సి ఉన్నప్పటికీ బ్యాడ్ లైట్ అడ్డుకుంది. టీ విరామానికి వెళ్లిన వచ్చిన కాసేపటికి మ్యాచ్‌కు బ్యాడ్ లైట్ అంతరాయం ఏర్పడింది. ఆపై వర్షం కూడా పడటంతో తొలి రోజు మిగిలి ఉన్న ఆటను రద్దు చేశారు.తొలి రోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా మూడు వికెట్ల నష్టానికి 224 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(117 బ్యాటింగ్; 164 బంతుల్లో 14 ఫోర్లు, 4సిక్సర్లు), రహానే(83 బ్యాటింగ్; 135 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్సర్)లు క్రీజ్‌లో ఉన్నారు. వీరిద్దరూ అజేయంగా 185 పరుగుల భాగస్వామ్యాన్ని సాధించారు.

శనివారం ప్రారంభమైన మూడో టెస్టులో భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. మయాంక్ అగర్వాల్(10) తొలి వికెట్‌గా పెవిలియన్ చేరితే, కాసేపటికి చతేశ్వర పుజారా డకౌట్ అయ్యాడు. 9 బంతులు ఆడిన పుజారా తన పరుగుల ఖాతా తెరవకుండానే నిష్క్రమించాడు. కాగా, అటు తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన కోహ్లి రెండు ఫోర్లతో ఊపు మీద కనిపించాడు. కాకపోతే దక్షిణాఫ్రికా పేసర్ నార్జ్ వేసిన బంతికి కోహ్లి వికెట్లు ముందు దొరికిపోయాడు. ఆ తరుణంలో రహానేతో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. ఈ క్రమంలోనే తొలుత హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్.. ఆ తర్వాత వేగం పెంచాడు. వన్డే తరహాలో బౌండరీల మోత మోగించాడు. మరొకవైపు రహానే కూడా హాఫ్ సెంచరీ సాధించాడు. రహానే నుంచి చక్కటి సహకారం లభించడంతో రోహిత్ రెచ్చిపోయి ఆడాడు. దాంతో త్వరగా సెంచరీ మార్కును చేరాడు. ఆ తర్వాత రహానే కూడా మెల్లగా శతకానికి దగ్గరయ్యాడు. ఈ తరుణంలో మ్యాచ్ నిలిచిపోయింది.

# విజయభాను
## సంపాదకీయం

### ప్రజాతీర్పుపై ఉత్కంఠ

మహారాష్ట్ర, హర్యానా శాసనసభల ఎన్నికల ఘట్టంలో ఈ నెల 21వ తేదీన పోలింగ్ జరుగనుండటంతో ప్రజాతీర్పుపై ఉత్కంఠ నెలకొన్నది. మన దేశ విస్తృతి, భిన్నత్వం దృష్ట్యా సార్వత్రిక ఎన్నికల తర్వాత అప్పుడప్పుడు జరిగే అసెంబ్లీ ఎన్నికలకు కూడా ప్రాధాన్యం ఏర్పడుతుంది. ఈ రెండు రాష్ట్రాలు ఆర్థికరంగంలో అగ్రస్థానాల్లో ఉండటం, రైతువర్గాలు బలంగా ఉండి అసంతృప్తితో రగిలిపోతుండటం వంటి కారణాల వల్ల ఈ ఎన్నికల పట్ల ఆసక్తి వ్యక్తమవుతున్నది. మహారాష్ట్ర దేశంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థ. హర్యానా తలసరి ఆదాయంలో (కేంద్ర పాలితాలను మినహాయిస్తే) మూడవ స్థానంలో ఉన్నది. స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తిలో జాతీయ సగటుకు మించి దూసుకు పోతున్న రాష్ట్రాలివి. గత ఐదేండ్లలో జాతీయ ఆర్థికరంగ విస్తృతి సగటు వార్షిక రేటు 7.5 శాతం ఉంటే మహారాష్ట్రలో 7.6 శాతం, హర్యానాలో 8.7 శాతం ఉన్నది. 2018 నాటి పెట్టుబడుల అవకాశాల సూచీ ప్రకారం- హర్యానా నాలుగవ, మహారాష్ట్ర ఐదవ స్థానాల్లో ఉన్నాయి. ముంబయి దేశానికే ఆర్థిక రాజధాని. హర్యానాలోని 22 జిల్లాల్లో పద్నాలుగు జాతీయ రాజధాని ప్రాంతంలో ఉన్నాయి. రెండు రాష్ట్రాలు వాహన తయారీ పరిశ్రమల కేంద్రాలు. వాహనాల అమ్మకాలు పడిపోవడం ప్రభావం ఈ రాష్ట్రాలపై ఉంటుంది. ఇతర్రతా పారిశ్రామిక కార్యకలాపాలు తగ్గిపోయాయి. వ్యవసాయ-అనుబంధ కార్యకలాపాలు హర్యానా జీఎస్‌డీపీలో17 శాతం, మహారాష్ట్ర జీఎస్‌డీపీ లో 12 శాతం ఉంటాయి. ఈ రెండు రాష్ట్రాలలో రైతు వర్గాలను మెప్పించడం ఎట్లా అనేది అధికారపక్షాలకు ప్రధాన సమస్యగా మారింది. ఆర్థిక అంశాలపై రాజకీయ సభల్లో పెద్దగా చర్చ సాగనప్పటికీ, ఆర్థిక విధానాల ప్రభావం ఎన్నికలపై పడుతుంది. మహారాష్ట్రలో నూ సోనియాగాంధీ భిన్నవర్గాలను సంబాళించడంతో పాటు పవార్ నేతృత్వంలోని ఎన్సీపీతో పొత్తు పెట్టుకొని బీజేపీకి గట్టి పోటీ ఇస్తున్నారు. బీజేపీ మోదీ-అమిత్ షా నాయకత్వంలో బలంగా ఆత్మవిశ్వాసంతో ఉన్నది. నాయకత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న కాంగ్రెస్ బీజేపీని ఢీకొనగలదా అనే అనుమానాలున్నాయి. బీజేపీకి ముప్పు కనుక ఉంటే అది ప్రధాని మోదీ విధానాల వల్ల, దేశంలో నెలకొన్న పారిశ్రామిక, వ్యవసాయ సంక్షోభం వల్ల. బీజేపీ వ్యతిరేకతను సొమ్ము చేసుకునే స్థాయికి కాంగ్రెస్ చేరుకున్నదా అనేదే ఈ ఎన్నికల్లోతెలిసిపోతుంది. హర్యానాలో 27 శాతం జాట్ ఓటర్లున్నారు. వ్యవసాయ సంక్షోభం మూలంగా వారిలో పేరుకున్న అసంతృప్తి ఏదో రూపంలో వ్యక్తమవుతున్నది. కనీసం 23 అసెంబ్లీ స్థానాలు జాట్ ఆధిత ప్యం గలవే. ఇతర స్థానాల్లోనూ వారి ప్రాబల్యం ఉంటుంది. మొదట జాట్ల నాయకత్వంలోని ప్రాంతీయ పార్టీల మద్దతుతో హర్యానాలో బలపడిన బీజేపీ ఆ తర్వాత స్వయంగా మెజారిటీ సాధించి అధికారం చేపట్టింది. జాట్ ఓటర్లపై ఆధారపడకుండా ఇతరవర్గాలను ఎక్కువగా ఆకర్షించింది. రాష్ట్రంలో జాట్‌వర్గానికి చెందని నాయకుడి (ఖట్టర్)కి మొదటిసారిగా ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది. ఈ ఎన్నికలలో జాట్ ప్రాంతంలో పాగా వేయాలని ఇతర పార్టీలలోని ఈ సామాజిక వర్గానికి చెందిన నాయకులను చేర్చుకుంటున్నది. కాంగ్రెస్ పార్టీ జాట్ వర్గాల్లో పేరున్న భూపీందర్ సింగ్ హుడాను ముందుపె ట్టి ప్రచారం చేస్తున్నది. ప్రాంతీయ (జాట్) పార్టీ లు ముక్కలు చెక్కలయ్యాయి. ఓం ప్రకాశ్ చౌతాలా నాయకత్వంలోని ఐఎన్ఎల్‌డీ, దుష్యంత్ చౌతాలా స్థాపించుకున్న జననాయక్ జనతా పార్టీ (జేజేపీ) పరస్పరం ఓట్లు చీల్చుకుంటున్నాయి. శిరోమణి అకాలీదళ్ ఐఎన్ఎల్‌డీతో పొత్తు పెట్టుకున్నది. కాంగ్రెస్ పార్టీ అంతః కలహాలను అధిగమించి ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెస్తే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ప్రతిపక్షాలు చీలిపోవడం బీజేపీకి అనుకూలాం శం. మహారాష్ట్రలో కూడా రైతు వర్గమైన మరాఠాలు తీవ్ర అసంతృప్తితో తరచు ఆందోళనలు సాగిస్తున్నారు. అందువల్ల వ్యవసాయ సంక్షోభం ఈ రెండు రాష్ట్రాలలో ఎంత మేర ప్రభావం చూపుతుందనేది చర్చనీయాంశంగా మారింది. ప్రాంతీయ పార్టీలు రంగంలో ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాలలో బీజేపీ, కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థు లు. మహారాష్ట్రలోని 288 స్థానాలకు జరిగే ఎన్నికలో ఒకవైపు బీజేపీ-శివసేన, మరోవైపు కాంగ్రెస్- ఎన్సీపీ కూటములు తలపడుతున్నాయి. 90 స్థానాలున్న హర్యానాలో ప్రాంతీయ పార్టీలు కూడా రంగంలో ఉన్నప్పటికీ బీజేపీ, కాంగ్రెస్ పరస్పర హననానికి ప్రయత్నిస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీకి పునరుజ్జీవం కల్పించిన సోనియాగాంధీ ఇప్పుడు మళ్ళా తాత్కాలికంగానైనా సారథ్యం స్వీకరించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన తగ్గింది. రాష్ట్రాల స్థాయిలో నాయకులను మార్చడం, సీనియర్ నాయకులకు భరోసా ఇవ్వడం ద్వారా సోనియాగాంధీ పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. హర్యానాలో రాహుల్‌గాంధీ ప్రాబల్యం ఉన్నప్పుడు అశోక్ తన్వర్ హర్యానా పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగారు.

## పారిశుద్ధ్యం పనుల తనిఖీ



కాకినాడ : నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సిహెచ్.నాగ నరశింహారావు యొక్క బాహ్య విధులలో భాగంగా సాంబమూర్తి నగర్ 3వ శానిటరీ సర్కిల్లో పారిశుధ్యం పనులను తనిఖీ చేసినారు. వర్షపు నీరు నిలిచిన ప్రదేశములను పరిశీలించి నీరు రోడ్లపై నిలువకుండా కాలువలలోకి మళ్లించినారు. పారిశుధ్య పనులులో భాగంగా పరిసరాలలో ఉత్పన్న మవు చెత్తను ఎప్పటికప్పుడు శుబ్రపరచుట జరుగుచున్నదా, లేదా మరియు ప్రతి రోజు ఇంటి ఇంటికి వచ్చి చెత్తను పారిశుధ్య పనివారలు తీసుకువేళుచున్నారా అని స్థానికులును అడిగి తెలుసుకోనినారు, అదేవిధంగా కాలువలులోని చెత్తను తొలగించక పోవుట గమనించి శానిటరీ ఇన్స్పెక్టర్ ను తీవ్రంగా మందలించి మురుగు నీరు సక్రమంగా పారునట్లుగా చర్యలు చేపట్టించినారు, శానిటరీ ఇన్స్పెక్టర్ తన డివిజన్ నందు అన్ని ప్రాంతములలో పర్యటించి దగ్గర ఉండి పనులు పర్యవేక్షించ వలసినదిగా ఆదేశించినారు.

అదేవిధంగా శానిటరీ సర్కిల్ నందు సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందస్తు జాగ్రత్తలులో భాగంగా దోమల సంహారక మందులు పిచికారి వంటివి చేయుచున్న ఎం.ఎం.డి.సి. (మొబైల్ మలేరియా డెంగ్యు క్లినిక్) బృందాల పనితీరును పరిశిలించినారు.

## ఆడపిల్లల పరిరక్షణ కోసమే పి.సి. పి ఎన్ డి టి యాక్ట్

### జిల్లా కలెక్టర్ జె.నివాస్




శ్రీకాకుళం: ఆడపిల్లల పరిరక్షణ కోసమే పి.సి. పి ఎన్ డి టి యాక్ట్ రూపకల్పన జరిగిందని జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పి.సి. పి ఎన్ డి టి యాక్ట్ (గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షా ప్రక్రియ)- నియంత్రణ మరియు దుర్వినియోగ నివారణ చట్టం పై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి.సి. పి ఎన్ డి టి యాక్ట్ ఆడపిల్లల రక్షణ కోసమేనన్నారు. పి.సి. పి ఎన్ డి టి యాక్ట్ ను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. స్త్రీ, పురుషుల నిష్పత్తి సమగ్రంగా వుండాలన్నారు. లింగనిర్ధారణ ద్వారా గర్భంలో వున్నది ఆడ శిశువు అయితే గర్భస్రావం (అబార్షన్) చేయించుకుంటున్నారని, ఇది చాలా దారుణమని అన్నారు. ఆడపిల్లలు మాత్రమే ఎక్కువగా తల్లితండ్రులపై శ్రద్ధ తీసుకుంటారని ఆడపిల్లలపై వివక్ష వుండరాదన్నారు.

## చేనేత వస్త్రాలను ఆదరించి, చేనేత కార్మికులకు చేయూతనివ్వాలి



శ్రీకాకుళం: చేనేత వస్త్రాలను ఆదరించి, చేనేత కార్మికులకు చేయూత అందించాలని జిల్లా పౌర సంబంధాల అధికారి (డిపిఆర్వో) ఎల్.రమేష్ పిలుపునిచ్చారు. తమిళనాడు ప్రభుత్వ చేనేత సంస్థ కో - ఆప్టెక్స్ దీపావళి పండగ సందర్భంగా నగరం లో 7రోడ్ జంక్షన్ వద్ద గల వై ఎస్ ఆర్ మునిసిపల్ కల్యాణ మండపంలో మెగా చేనేత వస్త్ర ప్రదర్శన శనివారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపిఆర్వో రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఆర్వో మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వ రంగ సంస్థ అయిన కో - ఆప్టెక్స్ నాణ్యమైన వస్త్రాలను ప్రజలకు అందిస్తుందని అన్నారు . పండగ సమయంలో అధిక శాతం వస్త్రాలపై రిబేటును అందిస్తూ వినియోగదారుల ఆదరణను చూరగొంటుందని ఆయన పేర్కొన్నారు. వివిధ రకాల చీరలు, వస్త్రాలను వినియోగదారులకు అందుబాటు ధరలకే అందిస్తున్న ఏకైక సంస్థ కో - ఆప్టెక్స్ అని అయన చెప్పారు . చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి , చేనేత కార్మికులకు ఆదరించాలని రమేష్ కోరారు. ఈ నెల 10 నుండి 27 వ తేదీ వరకు స్థానిక 7 రోడ్ల కూడలి వద్ద నున్న వై ఎస్ ఆర్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన ను అందరూ తిలకించాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మికులకు చేయూత నివ్వాలని కోరారు.

సంస్థ రీజినల్ మేనేజర్ (విజయవాడ) టి.రాధాకృష్ణన్ మాట్లాడుతూ దీపావళి పండగ సందర్భంగా ఈ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రాంభించామన్నారు. 200 వరకు అన్ని నూతన వస్త్రాలపై రిబేట్ ఇవ్వబడుతుందని చెప్పారు . కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకు సులభమైన 6 వాయిదాలలో వడ్డీ లేకుండా అరువుపై విక్రయించే అవకాశం కల్పంచడం జరిగిందన్నారు. కొనుగోళుదారు ముందస్తుగా 6 చెక్కులు అందజేయాలని వివరించారు. అంతే కాకుండా నెల వారి పొదుపు పథకం లో నెలకు రూ.300 నుండి రూ.3000 వరకు 11 నెలలు పథకం కూడా ఉందని తెలిపారు. ఈ పథకం ద్వారా కస్టమర్ కు 58 శాతం వరకు లాభం ఉంటుందని తెలిపారు. వస్త్రాల విక్రయం ద్వారా వచ్చిన లాభంలో అధిక శాతం చేనేత కార్మికులకు వెళుతుందని ఆయన పేర్కొన్నారు.

కో ఆప్టెక్స్ షోరూం మేనేజర్ పి. జె. ధనపాల్ మాట్లాడుతూ సరికొత్త మోడల్ తో కంచి, అరని, సేలం, కోయంబత్తూర్ పట్టు చీరలు, కాటన్ చీరలు. 1000 బుటా చీరలు, సిల్క్ కాటన్ చీరలు, రెడీమేడ్ షర్ట్స్, లేటెస్ట్ దుప్పట్లు , బ్లాంకెట్స్, టవల్, లుంగీలు, పంచెలు, పాకెట్ ధోతి, కార్పెట్స్ మొదలగు చేనేత వస్త్రాలను తగినంత స్టాక్ తో అందుబాటులో ఉంచామన్నారు. చేనేత కళాకారులకు, వినియోగదారులకు అవగహన పెంపొందించేందుకు చేనేత వస్త్రాల పై చేనేత కళాకారుల ఫోటో ముద్రించామని తెలిపారు. శ్రీకాకుళం ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగం చేసుకొని చేనేత కార్మికులకు చేయూత నివ్వాలని కోరారు.

ఈ కార్యాక్రమం లో షోరూం ఎస్ ఎం. ఎస్ మహేష్, సంస్థ రిటైర్డ్ మేనేజర్ గణేశ్వరం బాబూరావు, మీనకేశ్వరరావు, ఉద్యోగులు మురళీ,వెంకటరావు,కళ్యాణి, ఎస్ ఉమాపతి తదితరులు పాల్గున్నారు.



*బాల్య వివాహాల వలన భవిష్యత్తు మనుగడ దెబ్బతింటుందని నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఓ జి. వి. రమణి పేర్కొన్నారు. బాల్యవివాహాలు నిరోధించాలని నర్సీపట్నంలో ని కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ వివిధ కాలేజీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నట్లు విజయభాను ప్రతినిధికి తెలిపారు.*

## పోలీసులు సమాజంలో ఒక భాగం

- ప్రజలకు రక్షణ కల్పించేందుకు ముందుకు వచ్చిన మొదటి వ్యక్తి పోలీసే
- ప్రజలు పోలీస్‌లకు భయపడకుండా వారి సేవలను పొందాలి ..
- పోలీస్ శాఖలో పోలీస్ సిబ్బంది సమయాభావం లేకుండా ప్రజలకు సేవలు అందిస్తున్నారు
- ప్రజలకు సాంఘిక కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజలకు చేరువ అవుతారు

కంచరపాలెం క్రైం: వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించడంలో పోలీసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పోలీసుల ప్రజల అభిప్రాయాలు / అంచనాల ప్రతిబింబంపై పోలీసు స్మారక వారోత్సవలలో భాగంగా స్థానిక ఆర్ అండ్ బి కూడలి మారియట్ హోటల్ లో విశాఖ పోలీస్ అమరవీరుల పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకొని ప్రజలు పోలీసుల నుండి ఏమి ఆశీస్తున్నారు అనే విషయమై పలువురు పారిశ్రామిక వేత్తలు , విద్య సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన వర్క్ షాప్‌ను గాంధీ ఫౌండేషన్ ఛైర్మెన్ , మాజీ వైస్ ఛాన్సెలర్ నాగార్జున యూనివర్సిటీ బాలమోహన్ దాస్ ప్రారంబించారు . ఈసందర్భంగా అయన మాట్లడుతూ ఆంధ్ర మొత్తం మీద సుమారు 15 వేల పొలీస్ స్టేషన్ ల నుండి పోలీసులు ప్రజలకు సేవలందిస్తున్నారని, పోలీసులు సమాజంలో ఒక భాగం . ఎంతో సమస్యలు ఎదురైతే గాని సామాన్య ప్రజలు పోలీసు వారిని ఆశ్రయిస్తారని అన్నారు . పోలీసు చట్టాల్లో మార్పు రావాలి . ప్రస్తుతం సమాజంలో పోలీస్ అంటే భయపడుతున్నారని అటువంటి భయాన్ని దూరం చేయాల్సిన బాధ్యత వారిపై వుందన్నారు . కార్యక్రమంలో పాల్గున్న నగర కమిషనర్ అర్ .కె మినా మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై పూర్తి స్థాయి అవగహన కల్పించాలంటే సినిమా హాల్‌లలో , టీవీలలో ప్రకటన రూపంలో వివరించాల్సిన అవసరముందన్నారు . ముఖ్యంగా నక్షల్స్ ప్రాబల్యమున్న ప్రాంతాల్లో పోలీస్ తమ విధులు నిర్వహిస్తూ ప్రజలకు రక్షణ కల్పించడం గర్వించదగ్గ విషయమన్నారు . దేశములో ఉత్తమ పోలీస్ స్టేషన్‌లో 5 పోలీస్ స్టేషన్‌లు ఆంధ్రప్రదేశ్‌కి రావడం గర్వకారణమన్నారు కార్యక్రమాన్ని వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి స్వరూపరాణి పర్యవేక్షించారు . ఈ కార్యక్రములో మాజీ వైస్ ఛాన్సెలర్ ద్రావిడ యూనివర్సిటీ చలం , రిటైర్డ్ ఐ ఏ ఎస్ అధికారి ఈ ఏ ఎస్ శర్మ , ఏ యూ ప్రొఫిసర్ ప్రసన్న కుమార్, గీతం డ్రీమ్డ్ యూనివెర్సిటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం , తదితరులు పాల్గొన్నారు .

## యువతని మోసగించిన కేసులో ఐదుగురు అరెస్టు

నాతవరం : నాతవరం మండలం డి.ఎర్రవరం గ్రామానికి చెందిన ఐదుగురు అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు నర్సీపట్నం రూరల్ సిఐ కె.అప్పలనాయుడు తెలిపారు. దీనికి సంబంధించి సిఐ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎర్రవరం గ్రామానికి చెందిన గొరసా కృపానాగలక్ష్మి అదే గ్రామానికి చెందిన మల్లికార్జున గత కొంత కాలం నుండి ప్రేమించుకుంటున్నారు. నాగలక్ష్మిని వివాహం చేసుకుంటానని అర్జున నమ్మించి మోసం చేశారని, వివాహం చేసుకుంటారని వాయిదాలు వేస్తున్నాడు తప్ప వివాహం అంటే ముఖం చాటేస్తున్నాడు. దీనిపై ఆమె శుక్రవారం నర్సీపట్నం అబీద్‌సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనకు దిగింది. దీనిపై స్పందించిన అధికారులు 417, 420, 376, 109 ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేసి సొంటి యాన అర్జున, ఆయన తండ్రి సత్యనారాయణ, తల్లి సత్యవతి, చిన్నాన్న వెంకటరమణ, పెదనాన్న చిట్టిబాబు వీరిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు సిఐ తెలిపారు. ఆయన వెంట నాతవరం ఎస్సై రమేష్, హెచ్‌సి నాగరాజు సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

## తాండవ కాలవలో పడి రెండు పాడి గేదెలు మృతి

నాతవరం : మేతకు వెళ్లిన రెండు పాడి గేదెలు ప్రమాదవశాత్తు మృతి చెందాయి. నాతవరం మండలం చమ్మచింత వద్ద తాండవ కాలువలో చమ్మచింత గ్రామానికి చెందిన గుడివాడ కొండరావుకు చెందిన రెండు పాడి గేదలు మృతి చెందాయి. వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని తెలిపారు.

### ఓక్రిడ్జి ఇంటర్నేషనల్ ప్రపంచంలో

## 40 యూనివర్శిటీల కోర్సుల ప్రదర్శన



భీమునిపట్నం: ప్రపంచంలో పివిఆర్ యూనివర్శిటీలలో కోర్సులు, వాటిని పొందేందుకు అనుసరించే మార్గాలు, అసలు మనకు తెలియని ఏ కోర్సులు వున్నాయి. విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ భీముని మండలంసింగన్నబంద ఓక్రిడ్జి ఇంటర్నేషనల్ పాఠశాలలో ప్రపంచ వ్యాప్తంగా 40 యూనివర్శిటీల ప్రతినిధులు వీరి కోర్సులు, వీటిపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. శనివారం ఓక్రిడ్జి ఇంటర్నేషనల్ పాఠశాలలో యూనివర్సిటీల కోర్సులు ప్రదర్శనలు ప్రిన్సిపాల్ బిజుబేబి ప్రారంభించారు. జిల్లాలో అన్ని పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. 8వతరగతి నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు అవగాహనకు అనుమతించారు. ఇంటరు తరువాత ఇంజనీర్, డాక్టర్ కాకుండా ప్రపంచంలో అత్యున్నత స్థానం పొందే తెలియని ఎన్నో కోర్సులు ఈసందర్భంగా ప్రదర్శించారు.



*ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రియతమ నేత , ప్రజా నేత, వైస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖపట్నం అగ్రిగోల్డ్ బాధితులుకు 54 కోట్లను మంజూరు చేసిన శుభ తరుణంలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ గారు, తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ అక్కరమాని విజయనిర్మల గారు, నడింపల్లి కృష్ణంరాజు గారు, మొల్లి అప్పారావు గారు పార్టీ పెద్దలు, బాధితులు పాల్గొని పాలాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు కోసం వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపారు ..*

## సులభతర వాణిజ్య విధానంపై అవగాహన సదస్సు

### ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ డైరెక్టర్ జే వి ఎన్ సుబ్రహ్మణ్యం

విశాఖ పట్నం: శనివారం విశాఖపట్నం కమర్షియల్ కోర్టు సీతమ్మదార ఆవరణలో జిల్లా హానరబుల్ జిల్లా జడ్జి మేడం భానుమతి అధ్యక్షతన కమర్షియల్ కోర్టు న్యాయవాదులతో సులభతర వాణిజ్య విధానం లో 2018లో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారు తీసుకున్న సంస్కరణలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హానరబుల్ స్పెషల్ జడ్జి ఫర్ కమర్షియల్ కోర్ట్ విశాఖపట్నం వల్లభ నాయుడు పాల్గొన్నారు మరియు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ డైరెక్టర్ జే వి ఎన్ సుబ్రహ్మణ్యం పాల్గొని ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో కమర్షియల్ కోర్టు ప్రాధాన్యతలను వివరించారు మరియు పేపర్ లెస్ ఈ కోర్టుల పనితీరుపై జిల్లా జడ్జి గారు కమర్షియల్ కోర్టు జడ్జి మరియు ఇతర న్యాయవాదులతో చర్చలో పాల్గొన్నారు. కమర్షియల్ కోర్టు న్యాయవాదుల కోరిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చినారు.

ఈ కార్యక్రమంలో పలువురు కమర్షియల్ కోర్ట్ న్యాయవాదులు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామలింగేశ్వర రావు మరియు పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్ వి గిరిధర్ న్యాయశాఖ అధికారులు మరియు పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.



*రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా అవార్డు సాధించిన స్నేహశీలి నవాజ్ వైసీపీ విశాఖ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ SC సెల్ అధ్యక్షులు బోణి శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.*




**IN THE HONOURABLE COURT OF THE S.C. AND S.T DISTRICT JUDGE AT VISAKHAPATNAM**
**O.S.No. 11 OF 2019**

**Between:**
**Gara(Gonthina) Rajeswari, wife of Gara Pydiraju, Daughter of Late Gonthina Apparao, Hindu, Aged 38 years, residing at Door No.40-55-25, Sanjevayya Colony, Thatichetlapalem, Visakhapatnam-530008. ...Petitioner/Plaintiff**

**VS**

**Gonthina Tarakesawara Rao And 4 others ...Respondent/Defendants**

**Publication for the respondent R3 and R4 are:**

**R-3: Kilari Manga Raju, Son of Late Apparao, W/o.Gonthina Sankar Rao, Hindu, aged 55 years, residing Door No.44-1-52, Lakshmi Narayanapuram, Kailaspuram, Visakhapatnam-530024.**
**R-4: Kilari Sri Devi, Daughter Late Apparao, Hindu, aged 55 years, residing Door No.44-1-52, Lakshmi Narayanapuram, Kailaspuram, Visakhapatnam-530024.**
**...Respondent/Defendants 3 and 4.**

**NOTICE**

Please take notice that the above named petitioner/Plaintiff has instituted the above case against you and the same stands posted to **18-11-2019** for your appearance, on that day you are personally or through Advocate shall attend before the Honorable court of the S.C. And S.T DISTRICT JUDGES at Visakhapatnam at **10.30 A.M.** Failing which the matter will be heard and determined in your absence ex-parte as per LAW.

**Address for Service:**
**Smt. Konathala Jaya. Sri. K. Premananda Rao.**
**Sri. Anil Babu K.R.**
**Advocates,**
**Visakhapatnam.**

# ప్రేమ సమాజం పిల్లలకు అన్నదానం



చోడవరం ప్రేమ సమాజంలో అన్నదానం చేపడుతున్న తనకల జగన్ కుటుంబ సభ్యులు

చోడవరం : ఉత్తరాంధ్రా చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ ప్రధాన అనుచరులు, అంభేరు పురం గ్రామానికి చెందిన తనకల జగన్ తన యుడు గగన్ పుట్టిన రోజు వేడు కలు చోడవరం ప్రేమ సమాజంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పిల్లలు, వృద్దు లకు శనివారం అన్నదాన కార్య క్రమం నిర్వహించి పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. ఇంటిలో ఏ శుభ కార్యం జరిగిన ప్రేమ సమాజంలోని సేవా కార్యక్రమాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని జగన్ తెలిపారు. సమాజంలోని తన వంతు బాధ్య తగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కటుంబ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకుని గురువులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలి

**అనంతగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఐ.సుధాకర్**

అనంతగిరి : అనంతగిరి మండల కేంద్రం అనంతగిరిలో గర్ల్స్2 లో ఆనంతగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఐ.సుధాకర్ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజ లకు పోలీసులు రక్షకులని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ముందు ఉంటామని అలాగే అమరు లైన పోలీసు వారు త్యాగాల ను మరువలేమని, వారు త్యాగాలకు మారుపేరని వారిని స్మరించు కోవడం మన ధర్మం అని విద్యార్థులు ఎప్పుడు మంచి మార్గంలో నడుస్తూ ఉండాలని, బాగా చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యా యులకు మంచి పేరు తేవాలని, ప్రతి చదువుతున్న విద్యార్థి సమాజానికి ఉపయోగపడాలని ఆయన అన్నారు.

# జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనికి కల్పిస్తాం

**- క్లస్టర్ ఏపిడి జె.మణికుమార్**

దేవరాపల్లి : జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని కల్పిస్తామని క్లస్టర్ ఏపీడి జె.మణికుమార్ అన్నారు. మండలంలోని ఏ. కొత్తపల్లి, కొత్తూరు ముత్యాలమ్మపాలెం, గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఏపిడి మణికుమార్ మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతి జాబ్ కార్డు దానికి తప్పక పని కల్పించడంతో పాటు పనులు నిర్వహించేందుకు ఎక్కడ ఎక్కడ అన్నది ఈ గ్రామ సభలో తెల పడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ఉపాధి పనులు ద్వారా చెరువులోతుని పెంచుకోవటం అలాగే గట్లు మరమ్మతు లను చేసుకోవచ్చున్నారు. ఈ గ్రామ సభలలో దేవరాపల్లి మండల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపిఓ కే. తిరుపతిరావు, ఇంజి నీరింగ్ కన్స ల్టెంట్ బి. రమేష్ నాయుడు తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పోస్టర్ విడుదల



భీమునిపట్నం : మహాత్మాగాంధీ 150 జయంతిని పురస్క రించుకుని తలపెట్టిన గాంధీజీ సంకల్పయాత్ర కార్య క్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని రూపొం దించిన పోస్టర్ ను బీజేపీ నాయకులు, ఆయుర్వేద వైద్యులు సత్తరవు వాయునందనరావు ఆధ్వర్యంలో శనివారం జోనల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు విడుదల చేసారు. ఈ సందర్భంగా వాయు నందనరావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు పర్యావరణం కాపాడేందుకు, భావి తరాల మనుగడకు ప్రతీ ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, వాటి స్థానంలో జ్యూట్, పేపర్ సంచులు వాడాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత అని ప్రజలందరూ ఇందులో బాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.

## రైతులకు అందుబాటులో
# తారపాలు సిద్ధం



దేవరాపల్లి : తారపాలు కావలసిన రైతులకు మం డల వ్యవసాయ కేం ద్రంలో సిద్ధంగా ఉన్నా యని మండల వ్యవ సాయ అధికారి బి. సంధ్య అన్నారు. ఇందుకోసం రైతులు తమ ఫోటో, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్, రూ.1750 రూపాయలు తీసుకొని వ్యవసాయ కార్యాలయానికి అందజేయాలని తెలిపారు. అలాగే 1000 తారపలకు ఇండెంట్ పెట్టగా ప్రస్తుతానికి 270 తారపాలు సిద్ధంగా ఉన్నాయని ఆమె అన్నారు. ఆసక్తి కలిగిన రైతు సోదరులు పైన తెలిపినవి కార్యాలయానికి తీసుకొని రావాలని ఆమె అన్నారు.

# ఉద్యమస్ఫూర్తి ప్రదాత డా. బి.ఆర్.అంబేద్కర్

**- పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు**




విశాఖపట్నం : ఉద్యమ స్ఫూర్తి ప్రదాత డావబి.ఆర్.అంబేద్కర్ అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పేర్కొన్నారు. శనివారం ఉదయం అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుల్లయ్యకాలేజి సమీపంలో గల అంబేద్కర్ భవన్ లో జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులు, మేధావులు ఆత్మీయ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలవేల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డావ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రసంగిస్తుంటే భూమి కంపిస్తుందా, ఆకాశం ఊడి పడుతుందా, అనే విధంగా సభాప్రాంగణం దద్దరిల్లేదన్నారు. దీనికి కారణం ఆయన బార్ ఎట్ లా చదవడమే అని పేర్కొన్నారు. అంబేద్కర్ మేధావిగా ఎన్నో పోరాటాలు చేసి, దేశానికి రాజ్యాంగ నిర్మాతగా ఎదిగి ప్రపంచానికే మార్గదర్శిగా నిలిచారన్నారు. మనం ఎంతకాలం బ్రతికేమన్నది కాకుండా సమాజానికి ఏం సేవ చేయగలిగాం అనేదే ముఖ్యమన్నారు. అంబేద్కర్ విప్లవజ్యోతి విలసిల్లారన్నారు. రానున్నకాలంలో 13 జిల్లాల్లోని దళిత న్యాయవాదులకు తానే నేతృత్వం వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సభాధ్యక్షత వహించిన ఎ.పి. స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్, అంబేద్కర్ ఆలోచనా ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ బైపా అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులకు న్యాయ స్థానాల్లో ఎ.పి.పి.లు, ఎ.జి.పి.లు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, స్పెషల్ ఎ.జి.పి. పోస్టుల భర్తీల్లో ఏమాత్రం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేసారు. అదేవిధంగా స్టాండింగ్ కౌన్సిల్ ఇన్సూరెన్స్ జాతీయ బ్యాంకులు తదితర ప్రభుత్వ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది పినిపే వెంకట రామకృష్ణ మాట్లాడుతూ 2014 జూన్ నెలలో దళిత ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల కోసం, వారి అభివృద్ధి కోసం అనపర్తిలో అ. అ. ఫౌండేషన్ ఏర్పాటు చేసామని ఇప్పటి వరకు 13 జిల్లాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి, సమస్యలపై గత ముఖ్యమంత్రికి నివేదించామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ అధ్య క్షులు బొడ్డు కళ్యాణరావు, మాజీ అధ్యక్షులు రాఘవేంద్రరావు, జిల్లా ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చిన్నారావు, డా టి. బోసుబాబు, సూర్యనారాయణ, న్యాయవాదులు కొప్పుల వెంకటరావు, శశికళ, ప్రకాశ్, నాగకుమారి, దేముడు, సంఘ సేవకులు కుంచే మధు అధిక సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ న్యాయ వాదులు పాల్గొన్నారు.

# గెస్ట్ టీచర్లకు ధ్రువీకరణ పత్రాలు
## అందజేయండి : విద్యాశాఖాధికారి

యానాం :డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పుదుచ్చేరి వారి ఆధ్వర్యంలో యానాం ప్రాంతంలోని వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్టులను బోధించుటకు గెస్ట్ బాల సేవిక ,గెస్ట్ టీచర్ల నియామకానికి నోటిఫికేషన్ రెండుసార్లు ఇవ్వడం జరిగిందని ప్రాంతీయ విద్యా శాఖ అధికారి కాలే సాయినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు .వీటికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను ఈనెల 23 లోపుగా సంబంధించిన వెబ్సైట్లలో ధ్రువీకరణ పత్రాలను పొందుపరచాలని, లేనియెడల అనర్హులుగా ప్రకటించడం జరిగిందన్నారు .దీనికి సంబంధించి అర్హత పరీక్ష నవంబర్ 10న ఆదివారం జరగవచ్చునని ఆయన తెలిపారు.

# పిడుగుపాటుకు గేదె మృతి



యానాం : స్థానిక పరం పేటకు చెందిన కమిడి సత్యనారాయణ అనే వ్యవసాయ కూలి తన కష్టార్జితంతో సు మిడి గేదె కొని పెంచి చుండగా శుక్రవారం రాత్రి పిడుగులతో కూడిన భారీవర్షంకు పిడుగుపడి సుమారు ఎనభై ఐదు వేలు విలువగల గేదె అక్కడ కక్కడే మృతి చెందింది. కష్టార్జితంతో కొనుక్కుని పెంచుకున్న గేదె మృతి చెందడంతో కుటుంబ సభ్యులు దుఃఖ సముద్రంలో మునిగిపోయారు.



**సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వానికి పేరు తేవాలి అని నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగుల ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. నాలుగు మండలాల ఎంపీడీవోలు తాసిల్దారు పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి శ్రేణులు పాల్గొన్నారు ఉద్యోగులంతా ఆనందం గా ఉన్నారని ఎమ్మెల్యే విజయభాను ప్రతినిధికి తెలిపారు.**

## పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావుకు
# అభినందనలు తెలిపిన భీమిలి మత్స్యకార నాయకులు



భీమునిపట్నం : ముఖ్యమంత్రి వర్యులు .వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మా మత్స్యకారులకు వేట నిషేధ సమ యంలో 4,000 నుండి 10,000 లకు పెంచారు, అలాగే డీజిల్ సబ్సిడీ ని 6.03 పైల నుండి 9.00 రూవరకు పెంచి ఇచ్చిన మాట నిలుపుకున్నం దుకు సి.యమ్.జగన్ కి ధన్య వాదాలు తెలిపారు.

మత్స్యకారులకు అన్ని విధాలా సహకారాన్ని అందించిన పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావుని భీమిలి మత్స్యకార నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో వైసీపీ పట్టణ ప్రధాన కార్య దర్శి అల్లి పిల్లి నర్సింగరావు, బి.సి.సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు, మత్స్యకార నాయ కులు మరియు హిందూ ధర్మ పరిరక్షణ సమితి కన్వీనర్ మైలపల్లి షణ్ముఖరావు, మాజీ సర్పంచ్ దౌలపల్లి కొండబాబు, నల్లబాబు, ఎల్లాజీ, అల్లిపిల్లి కోదండరావు, అల్లిపిల్లి ఎల్లాజీ,రాకోతు నర్సింగ్, తీరప్రాంత మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలపై అభ్యంతరాలు స్వీకరణ

మాకవరపాలెం : అర్హులు ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసు కోవాలని తహశీల్దార్ రాణిఅమ్మాజి కోరారు. ఇళ్ల స్థలాల మంజూరు జాబితాల్లోని అభ్యంతరాలను స్వీకరించేందుకు శనివారం మండ లంలోని తాడపాల, జంగాలపల్లి, కోడూరు, పైడిపాల, తామరం గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను నమోదు చేసు కున్నారు. అలాగే అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిం చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాణిఅమ్మాజి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ సభల్లో ఆర్ఐలు నరేంద్రబాబు, లక్ష్మి, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

**15 వరకు రైతు భరోసా సవరణకు గడువు**

మాకవరపాలెం : వైయస్సార్ రైతు భరోసా పీఎం కిసాన్ పథకానికి ఎంపిక కాని అర్హులుంటే అటువంటి వారి పేర్లు చేర్పించేందుకు వచ్చే నెల 15వ తేదీ వరకు గడువు ఉందని మండల వ్యవసాయా ధికారి చిరంజీవి తెలిపారు.

## ప్రభుత్వం 11వ వేతన సవరణ
# తక్షణం ప్రకటించాలి



అచ్యుతాపురం : ప్రభుత్వం 11 వ వేతన సవరణ అమలు జాప్యం చేయకుండ తక్షణం ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షాబ్జి అన్నారు . శనివారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల లో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన మెంబర్షిప్ క్యాంపు కార్యాలయంలో ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయలన్నారు. అదికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి జాప్యం చేయడం తగదన్నారు .ప్రభుత్వ పాం శాలలో మౌలికవసతులు కల్పించాలన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలకు తగు చర్యలు తీసుకోవాలన్నారు.

# కళ్యాణపులోవ నీటి విడుదల

రావికమతం : మండలంలో కళ్యాణపులోవ జలాశయం నుంచి శనివారం మధ్యాహ్నం ఆయకట్టు భూములకు చోడవరం ఎమ్మెల్యే కరణం దర్మశ్రీ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ ఏఈ సత్యనారాయణదొర మాట్లాడుతూ రిజర్వాయర్లో నీటిమట్టం 460 అడుగులు కాగా ప్రస్తుతం 458.3 అడుగులు ఉందన్నారు. దొండపూడి, అర్జాపురం ఆయకట్టు రైతులు వరి సాగుకు నీరు అవసరం కావడంతో తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ మేరకు నీటిని విడుదల చేశామని తెలిపారు.

# అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు

రోలుగుంట : అర్హులైన వారందరికి ప్రభుత్వం ఉగాది నాటికి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తుందని రోలుగుంట తహశీల్దార్ ఎస్.లింగయ్య అన్నారు. శనివారం కొవ్వూరు తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపడుతున్నామని తెలిపారు. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వం 60 గజాల స్థలంతో పాటు ఇంటిని నిర్మించి ఇస్తుందని తెలిపారు. అనర్హులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం గ్రామస్థుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, హౌసింగ్ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వనితా వాకర్స్ సభ్యులకు శుభోదయం




మురళీనగర్: ఈ నెల 19 వ తేదీ సాయంత్రం 5 గంటలనుండి 7 గంటలవరకు మహాత్మాగాంధీ కాన్సర్ హాస్పిటల్ వైద్యబృందంతో ఇసాయి ఫార్మసిటికల్ మరియు వనితా వాకర్స్ క్లబ్ సంయుక్తము గా మహిళలకు 40 సంవత్సరములు దాటాక క్యాన్సర్ పై అవగాహనా కార్యక్రమం మురళినగర్ లో ఉన్న బివిఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్లో జరిగింది.. సుమారు 120 మంది మహిళలు ఈ సదస్సు లో పాల్గొని వారి, వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మహాత్మాగాంధీ కాన్సర్ హాస్పిటల్ నుండి ఎతీ ఎ. ప్రవీన గారు ,బ్రెస్ట్ కాన్సర్ పైన అవగాహన ,కల్పించి, దాని పైన అపోహలు వద్దు ...దానిని మన లైఫ్ స్టైల్ ద్వారా బ్రెస్ట్ కాన్సర్ రాకున్నా కొంతవరకు చేసుకునేందుకు.. మంచి సలహాలు, సూచనలు అందిస్తూ..బిగ్ స్క్రీన్ పైన కాన్సర్ ముందు ఎలా ఉంటుంది. ఎలా వ్యాపిస్తుంది అన్నవి విజువల్స్ ద్వారా చూపించారు.. మహాత్మా గాంధీ హాస్పిటల్ నుండి జపాన్ వైద్యబృందం వచ్చారు.. ఈ నేపద్యంలో చాలా మంది మహిళలు తమ సందేహాలను వ్యక్తం చేయడం జరిగింది. వనితా వాకర్స్ .మరియు ఇస్సా ఫార్మాసిటీకల్ సంయుక్తంగా ఈ కార్యక్రమం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వనితా వాకర్స్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కమిటీ అంతా పాల్గొన్నారు.



# చోడవరంలో ఉత్సాహంగా నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.ఎం.కె.రాజు

చోడవరం : చోడవరం పట్టణ శివారు శ్రీ విజ్ఞాన్ స్కూల్‌లో సిఎం కప్ నియోజక వర్గస్థాయి ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు శనివారం రెండవ రోజు ఉత్సాహంగా జరిగాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో జరిగే ఈ పోటీలను శ్రీ విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.ఎం.కె.రాజు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక, శరీర దారుడ్యానికే కాకుండా సమాజం స:టితం చేయడానికి ఎంతో దోహదపడతా యన్నారు. క్రీడలలో రాణించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసి మన ప్రాంతా నికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్రీడా సమన్వయకర్త లెక్కల రమేష్, పి.ఈ.టి అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.అప్పల నాయుడు, చోడవరం, రావికమతం, బుచ్చియ్యపేట, రోలుగుంట మండలాలలో వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇన్‌ఫ్లూయింజ వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు అవసరం




విశాఖ సిటీ: 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, బాలింత లకు, ఏడాది లోపు వయసున్న చిన్నారులకు త్వరితగతిన ఇన్ ఫ్లూ ఇంజ అనే వ్యాధి బారి నుంచి 72 గంటల్లోగా సరైన వ్యాధి నిర్ధారణ, వైద్యం అందించడం ద్వారా రోగాన్ని సోకకుండా చేయవచ్చునని విశాఖ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్స్ విశాఖ పట్నం బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్. పి.వెంకటేశ్వర్లు, పేర్కొన్నారు. ఓ హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 101 సంవత్సరముల ఫ్లూ నియంత్రణ సందర్భంగా భారతీయ శిశు వైద్య పరిషత్ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. త్వరితగతిన తగు చికిత్స అందించడం ద్వారా ఈ వ్యాధి తీవ్రతను అరికట్ట వచ్చు నన్నారు. అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్. బి. కాశీ మాట్లాడుతూ క్రిముల ద్వారా మానవాళికి సోకుతుందన్నారు. ఊపిరి తిత్తుల, గొంతు, ముక్కు, శ్వాస నాళాలకు అంటువ్యాధిగా వ్యాపించి కణములకు చొరబడి వ్యాధికారక క్రిములు విడుదల చేసి మాన వాళికి ఈ ఫ్లూ వ్యాప్తి చెందు తుందన్నారు. అసోసియేషన్ వ్యాప్తి చెందు తుందన్నారు. అసోసియేషన్ కోశాధికారి డాక్టర్. పిఏ వి. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఫ్లూ సోకిన వారికి తల బాధ, కండరముల నొప్పి, గొంతు నొప్పి, దగ్గు,జలుబు, జ్వరం మొదలగు లక్షణాలు ఉంటాయన్నారు. తగు చికిత్స చెయ్యకపోతే నిమోనియా కు దారి తీసే అవకాశం ఉందన్నారు. కొంతమందిలో మరణం కూడా సంభవించే అవకాశం ఉంటుందన్నారు. అసోసి యేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్. ఆర్.అచ్చం నాయుడు మాట్లాడుతూ హెచ్ వన్,ఎన్ వన్, హెచ్ టు, యన్ టు క్రిమి వల్ల అంటు వ్యాధిగా మారుతుందన్నారు. అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి డాక్టర్. సతీష్ మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులు, ఇతరులకు దూరంగా ఉంచడం, బయట సంచరించకుండా కేవలం ఇంటి వద్దే ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు చేతులు శుభ్రంగా ఉంచుకోవా లన్నారు. ఆరోగ్యకరఅలవాట్లు పెంపొం దించుకొని మంచి నిద్ర, ద్రవాహారం తీసుకోవాలని సూచించారు. ఈ ఫ్లూ ద్వారా బాధపడుతున్న రోగులు తమను సంప్రదించాలని వారు కోరారు.

# రాజు బీచ్‌లో స్వచ్ఛత సేవ కార్యక్రమం



యానాం : స్థానిక రాజీవ్ బీచ్లోని శనివారం ఉదయం స్వచ్ఛత సేవ కార్యక్రమాన్ని మునిసిపాలిటీ సిబ్బంది ఆధ్వ ర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మేనా ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుదుచ్చేరి గవర్నర్ డాక్టర్ కిరణ్ బేడి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రతి శనివారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో అధికారులు ,వివిధ సంఘాల వారు ,విద్యార్థులు తదితరులు పాల్గొని చేయాలన్నారు .అనంతరం బీచ్ లోని వరదల వలన పాడైన ప్రాంతాలను సుబ్ర పరిచారు. అదేవిధంగా రాజీవ్ పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాశాఖ అధికారి కే సాయినాథ్, కో-ఆపరేటివ్ అధికారి లంక విద్యాసాగర్, ఐటీఐ ప్రిన్సిపాల్ లంక చంద్రరావు, పరిపాలన అధికారి సతీమణి, మున్సి పాలిటీ సిబ్బంది, ఐటిఐ విద్యార్థులు పాల్గొన్నారు.



## మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా అవగాహన

భీమునిపట్నం: భీమిలి జోన్ పరిది బర్మా కాలని లో స్వచ్ఛ సర్వే శిక్షణ-2020లో భాగంగా జాగ్రత్తల పై జోనల్ కమిషనర్ సి.హెచ్.గోవిందరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అలాగే సింగల్ యూజ్ ప్లాస్టిక్ ని నిషేదించడంతో ప్రత్నాయ మార్గంను అనుసరించాలని తెలియజేశారు.మలేరియా డెంగ్యూ వ్యాదులు నిర్మూలనకు బీమిలి జోన్ లో ముప్పయి మంది ప్రత్యక సిబ్బంది ప్రతీ రోజు ఉదయం ఆరు నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు ఇంటింటికి వెళ్లి దోమల స్థావరాలను ద్వం సం చేయడం బీడింగ్ పెరగ కుండా వాటిని అరికట్టడం నిల్వ ఉన్న నీటిని శుభ్రం చేయడం లాంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఇందులో భాగంగా భీమిలి జోనల్ పరిదిలో ఉన్న ఎ ఎం జి స్కూల్ కి జోనల్ కమిషనర్ మరియు సిబ్బంది వెళ్లి అకాక్డా పరిసరాలను గమనించారు.

# రైతు భరోసా కోసం రైతుల అవస్థలు

**- వ్యవసాయ తహశీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదర్శనలు - ఇప్పటివరకు 6863 రైతులకు రైతు భరోసా వర్తింపు**



దేవరాపల్లి : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన పథకం రైతు భరోసా ఈ భరోసా కు మండలంలోని17773 మంది పట్టాదార్ పాస్ పుస్తకాలు కలిగి ఉండగా వీరిలో కేవలం 9530 మంది రైతులను రైతు భరోసా పథకం కి వర్తింపజేస్తున్నారు అని అధికారులు గణాంకాలు చెబు తున్నాయి. ఇదిలా ఉండగా కొంతమంది రైతులు ఖాతాలో సొమ్ము జమ అవగా మిగిలిన రైతులు అన్ని అర్హతలు ఉన్న మాకు ఎందుకు రైతు భరోసా పథకం మా బ్యాంకు ఖాతాలో జమ కాలేదు అంటూ ఇటు వ్యవసాయ కార్యాలయం అటు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ రైతు సోదరులు లబోదిబోమంటూ ప్రదర్శనలు చేస్తున్నారు. ఈ విషయమై మండల వ్యవ సాయ అధికారి బి.సంధ్య, స్పందిస్తూ ఇప్పటివరకు 1064 మంది రైతులకు కేవలం రాష్ట్ర ప్రభుత్వం అందించిన రైతు భరోసా సొమ్ము 7500 రూపాయలు వారి ఖాతాల్లో జమ అయిందని అలాగే పిఎం కిసాన్ 5776 మందికి మూడవ విడత సొమ్ము వారి ఖాతాలలో జమ అయినదని అలాగే కౌలు రైతులకు 23 మందికి ఈ రైతు భరోసా సొమ్ము వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే చాలా మంది రైతులకు ప్రజా సాధికార సర్వే లో లేనం దున అలాగే ఇటీవలే తండ్రి మృతి చెందడంతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకం దరఖాస్తు చేసుకున్న అటువంటి వారికి సర్వే జరగక పోవడం చేత వారి ఖాతాలోను ఈ భరోసా సొమ్ము జమ కావడం లేదని తెలిపారు. అలాగే ఈ విషయమై తహశీల్దార్ జె.రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం కు ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే నేటికీ దరఖాస్తు చేసు కోవచ్చని తెలిపారు.

అలాగే గతంలో తీసుకున్న కౌలు రైతులు పట్టాలు చెల్లుబాటు కావని ప్రస్తుతం ఈ కౌలు రైతులకు కొత్త పట్టాలను అందించడం జరుగుతుందని ఇప్పటికీ ఎవరైనా కౌలు రైతులు ఉన్నట్లయితే వారు దరఖాస్తు చేసు కోవచ్చని తెలిపారు.

# నాటుసారా, అక్రమ మద్యంపై ప్రత్యేక దాడులు



పెద్దాపురం : ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి మరియు అక్రమ మద్యం అరికట్టుటకై అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కాకినాడ వారి ఆదేశముల మేరకు పెద్దాపురం ప్రొహిబిషన్ ఎక్సయిజ్ సిబ్బంది ఎస్‌టిఎఫ్ విజయవాడ వారి సిబ్బంది మరియు కాకినాడ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందులతో కలసి ప్రత్యేక దాడులు నిర్వహించడమైనది. ఈ దాడుల్లో జగ్గంపేట మండలం జీ. కొత్తూరు గ్రామం లో నక్కా నాగేశ్వరరావు అను వ్యక్తిని 5 లీటర్ల సారాయి తో మరియు గొల్లలగుంట గ్రామము లో విత్తనాల లక్ష్మి ని 20 లీటర్లు లావేటిసీతారత్నం ను 20 లీటర్ల సారాయి తో పట్టుకుని అరెస్ట్ చేయడమైనది. సదరు 3 గురు నుండి మొత్తం 45 లీటర్ల నాటు సారాయి ని స్వాధీన పర్చుకుని సదరు ముగ్గురు వ్యక్తుల పై కేసులు నమోదు చేసి రిమాండు కు పంపించడమైనది.ఈ దాడుల్లో కె.తాతారెడ్డి, జె.విజయకుమాం, రామకృష్ణ మురళీ మోహన్ రావు మరియు తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలు తమ ఆదాయం పెంచుకోవచ్చును

**బీసీ సెల్ అధ్యక్షులు కొటాన రాము**



సబ్బవరం : ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలు తమ ఆదాయం పెంచుకోవచ్చునని విశాఖ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పేర్కొన్నారు.సబ్బవరం మేజర్ పంచాయితీలో శనివారం ఉపాధి హామీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొటాన రాము పాల్గొని ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలు చేసి తమ ఆదాయం పెంచుకోవచ్చు నన్నారు. 53 పనులు గాను మొత్తం పనిదినాలు 4 లక్షల 2554 రోజులకు ఒక కోటి 86 లక్షల 70 వేల ముప్పై రెండు రూపాయలు అభివృద్ధి పనులు చేసామన్నారు.ఈ పనులు (జిఐఎస్) గ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. దీనికి అనుగుణంగా సాంకేతిక సిబ్బంది ద్వారా రిమోట్ పెన్సింగ్ ఆధారిత ప్రణాళికలో భాగంగా గుర్తించడం జరిగిందని భూగర్భ జల సంరక్షణ ప్రాధాన్యతనిస్తూ భూమిలోకి నీళ్లు ఇంకింప చేసే విధంగా అధికారులను ఆదేశించారు. భూగర్భ జల శాతాన్ని పెంచే విధంగా చేస్తూ అగ్రికల్చరల్ రిలేటెడ్‌గా సుమారు 60% పైగా ఉండేలా ప్లానింగ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ధనిమిరెడ్డి శ్రీనువాసరావు, కార్యదర్శి కామేష్, పంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిబాధితులకు నిధులు విడుదల హర్షణీయం

**- మిగిలిన వారికి కూడా వెంటనే న్యాయం చేయాలి**

**- అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లు వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు సనపల నర్సింహులు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహులు

శ్రీకాకుళం: అగ్రిగోల్డ్ బాధితులు తమ కష్టార్జితం సాధన కోసం నాలుగున్నరేళ్లుగా ఎన్నో పోరాటాలు చేసిందని గత ప్రభుత్వం మాటలు చె ప్పిందే తప్ప, ఒక్క రూపాయి కూడా విదిల్చిన దాఖలాలు లేవని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలతో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన మాట ప్రకారం సుమారు రూ.240కోట్లు నిధులు విడుదల చేసి, అగ్రిగోల్డ్‌బాధితులకు కొంత ఊరట కల్పించారని, ఈ నిర్ణయం హర్షనీయమని అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లు వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు సనపల నర్సింహులు అన్నారు. శనివారం స్థానిక కామ్రేడ్. ఎన్ఆర్ దాసరి క్రాంతిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్‌లో రూ.10వేలు లోపు డిపాజిట్ దారులకు నిధులు విడుదల చేయడం కొంత ఊరటనిచ్చే అంశమని, అయితే జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన రూ.1150కోట్లకు సంబంధించి జీవోను విడుదల చేసి అగ్రిగోల్డ్ ప్రతీ బాధితునికి ఆదుకోవాలని ఆయన కోరారు. అగ్రిగోల్డ్ బాధితులకు అండగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతిపక్షాలు, వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం జరిగిందన్నారు. ఈ పోరాటం ఇంతటితో ఆగదని, చివరి బాధితునికి చివరి పైసా అందేంత వరకు కూడా ఈ వెల్ఫేర్ అసోసియేషన్ పోరాటం చేస్తుందన్నారు. ఇప్పటి వరకు అటాచ్ చేసిన అగ్రిగోల్డ్ ఆస్తులను, మిగిలిన ఆస్తులను కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వాటిని అమ్మైనా ప్రతీ బాధితునికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. మరోసారి ఉద్యమం పునరావృతం కాకుండా అందరి బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ పోరాటానికి మద్దతు ఎ తెలిపిన ప్రతీ ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు మెట్ట లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేసిన నిధులతో రూ.10వేలు లోపు డిపాజిట్ దారులకే న్యాయం జరుగుతుందని, మిగిలిన బాధితులకు కూడా అతి త్వరగా న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి అయినా చివరి బాధితునికి న్యాయం జరగాలని లేని పక్షంలో ఈ ఉద్యమం పునరావృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ శ్రీకాకుళం నియోజకవర్గ కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి. గోవిందరావు, సభ్యులు బి. శ్యామలరావు, కె. శ్రీనివాసులు, ఈశ్వరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ డిఫన్స్ అకాడమీ వార్షికోత్సవ సంబరాలు



కంచరపాలెం : మర్రిపాలెం 104 ఏరియా లో వైజాగ్ డిఫెన్స్ అకాడమీ 26 వ వార్షిక సంబ రాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారు .ముందుగా అకాడమీ డైరెక్టర్ వాసుపల్లి గణేష్ కుమార్ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు .ఈ సందర్భాముగా డైరెక్టర్ వాసుపల్లి మాట్లాడుతూ యావత్ రాష్ట్రములో కాకుండా దేశములోను మా డీఫన్స్ అకాడమీ ద్వారా ఎంతో మంది విద్యార్దులను దేశ రక్షణ కోసం తీర్చి దిద్దామని ఈ సందర్భముగా అయన గుర్తు చేశారు. 1994 అక్టోబర్ 19 న ప్రాంరభించబడి ఈ రోజు ఆంధ్ర రాష్ట్రములో విజయవాడ, గన్నవరం, హైదరా బాద్ కుందనపల్లి, చిన గంట్యాడ ప్రాంతాల్లో మా బ్రాంచీల ద్వారా ఎంతోమంది విద్యార్థులు కోచింగ్ తీసుకుంటున్నారని పేర్కొన్నారు .ఈ సందర్భాముగా అకాడమీ ప్రారంభం నుంచి ఉన్న సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినం దించి సత్కరించారు. ఈ కార్యక్రములో ప్రిన్సిపాల్ వాసుపల్లి ఉషారాణి, ఎక్జ్యూటివ్ డైరెక్టర్స్ వాసుపల్లిసూర్య, గోవిందా సాకేత్, అడ్మినిస్ట్రేటీవ్ అదికారి భాస్కర్‌రావు, వెంకట రమణ శరత్ కుమార్, శ్రీదేవి, సత్యనారాయణ శబరి క్యాంపస్ ఇంచార్జి పాపారావు మంగవేణి, జాగువార్ క్యాంప్స్ ఉంచార్జి వెంకటరావు, చంద్రశేఖర్, మరియు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం




గాజువాక: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్ చిత్రపటానికి గాజువాక వైకాపా శ్రేణులు ఆద్వర్యంలో క్షీరాభిషేకాన్ని నిర్వహించారు. నష్టపోయిన అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీ ప్రకారం అండగా నిలిచి వారికి పరిహారం చెల్లించేందుకు నిదులు విడుదల చేసిన సంధర్బంగా గాజువాక పార్టీ కార్యాలయంలో శనివారం చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత తెదేపా పాలనతో అగ్రిగోల్డ్ బాధితులకు ఎటువంటి న్యాయం జరగలేదని, వైకాపా పాలనలో వారికి ఊరట లభించిందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా ఒక్కోటిగా నెరవేర్చుతూ ఏపీని సంక్షేమ, అభివృద్ధి బాట పట్టిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డికి ఏపీ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారని అన్నారు. రూ. 10వేలు లోపు డిపాజిట్ చేసిన అగ్రిగోల్డ్ బాధితులకు రూ.264.99కోట్లు విడుదల చేసారని, దీంతో రాష్ట్ర వ్యాప్తంగాఉన్న సుమారు 3.69వేల మందికి లబ్ది చేకూరుతుందని అన్నారు. మన విశాఖ ప్రాంతానికి చెందిన అగ్రిగోల్డ్ బాధితుకు సుమారు రూ. 45కోట్ల 10లక్షలు విడుదల చేసారని తెలిపారు. దీని వలన 52వేల మందికి లబ్ది చేకూరుతుందని అన్నారు. ముఖ్యమంత్రి అయిన 5నెలలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చుతుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు మార్డుపూడి పరదేశి, నక్కావెంకటరమణ, పల్లాచినతల్లి, రెడ్డి జగన్నాధం, రాజాన రామారావు, అగ్రిగోల్డ్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## స్కౌట్స్ గైడ్స్ కబ్స్ విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం




గాజువాక: సాయిరాంనగర్‌లో ఉన్న స్వామి విద్యానికేతన్ హైస్కూల్లో 'నో బ్యాగ్ డే' సందర్భంగా స్కౌట్స్, గైడ్స్ కబ్స్ విధ్యార్థులకు స్కౌట్ ఎ.ఎస్.ఎం. లక్ష్మణస్వామి డి.ఓ.సి ఎస్.వి.రమణల పర్యవేక్షణలో శిక్షణా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సంధర్భంగా స్కౌట్ లక్ష్మణస్వామి మాట్లాడుతూ అక్టోబర్ 2019 నెల చివరివారంలో భారతస్కౌట్, గైడ్స్ విద్యార్థులకు జిల్లా సంస్థ తృతీయ సోపాన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, దీనికి హాజరు కాబోయే విద్యార్థులకు నైపుణ్యం పెంచే నిమిత్తం హైస్కూల్ ప్రాంగణంలో ఉదయం 6గం.నుంచి సాయంత్రంవరకు అనేక విషయాలను నేర్పడమైనదని తెలిపారు. విద్యార్థులు పైనీరింగ్‌లో నేర్చుకున్న పరిజ్ఞానంతో సిగ్నలింగ్ టవర్ , సోఫా, డైనింగ్ టేబుల్, చెప్పుల స్టాండ్, బట్టల ఆరవేసుకునేందుకు క్లాత్ లైన్ తదితర వాటిని కర్రలు, తాళ్ళు ఉపయోగించి నిర్మించారని తెలిపారు. కబ్స్ విద్యార్థులు తామ నేర్చుకున్న ముడులను అట్టపై అతికించి ప్రదర్శించారు. ఇటువంటి కార్యక్రమాలవలన విద్యార్థులలో నైపుణ్యం అభివృద్ధిచెంది, వారి ఉన్నతకు కారణమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు స్కూల్ ఇంచార్జ్ జి.పద్మ, సి.హెచ్.దేవి, దివ్య, సూర్యకుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






## పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఇళ్ళ స్థలాలు మంజూరుపై గ్రామ సభ



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్దానిక గ్రామ పంచాయతీ లో శనివారం గ్రామ సభ పంచాయతీ కార్యదర్శి అధ్యక్షతనలో జరిగింది.మొత్తం గ్రామంలో 850 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు అయినట్టు పంచాయతీ ఈఓ రామ్ శ్రీనివాస్ తెలిపారు.
ఈ యొక్క లబ్దిదారుల పేర్లను ఇళ్లు మంజూరు అయిన సభ్యులకు మొత్తం చదివి వినిపించారు. ఇళ్ల స్థలాలు రాని వారు మరలా అప్లికేషన్ పెట్టుకోమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరై భాస్కర ప్రసాద్ వైయస్ఆర్ సీపీ నాయకులు రాయవరపు.భాస్కరరావు, ధారా.వెంకట రమణ,బత్తుల.రవికుమార్,దడాల.సతీష్, బండారు. అర్జునరావు,బొబ్బిలి. వెంకన్న, తాటిపాక.కృష్ణ మరియు వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నేత గుడాల బాబురావుకు ప్రముఖుల పరామర్శ వెల్లువ

### - త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్న స్థానిక ప్రజలు



సింథియా: ప్రమాదవసాత్తు కుడికాలు విరిగి ఇంటికే పరిమితమైన ప్రజాసేవకుడు, ఉక్కు ఉద్యోగి, వైకాపా నేత 5వార్డుల స్పందన ఇంచార్జ్ గుడాల బాబురావు త్వరగా కోలుకోవాలని స్థానిక ప్రజలు,పలువురు ప్రముఖులు, వైకాపా నేత పొట్టిమూర్తి ఆకాక్షిస్తున్నారు. జీవీయంసీ 48వ వార్డు ప్రకాష్‌నగర్‌లో నివాసం ఉంటూ ఒక ప్రక్క ఉక్కు కర్మాగారంలో విధులు నిర్వహిస్తూ, మరోప్రక్క వార్డులోని సమస్యలనే కాకుండా స్పందన ఇంచార్జ్‌గా పారిశ్రామిక ప్రాంతంలోని 45,46,47,48,49, వార్డులలోని సమస్యలను స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు, పశ్చిమ వైకాపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే డా. మళ్ళ విజయప్రసాద్ చొరవతో తానున్నానంటూ క్షణాలలో వాలి స్థానిక సమస్యలను పరిష్కరించే వరకు సంబంధిత అధికారులను నిద్రపోనివ్వని బాబురావు ఇటీవల ప్రమాదబారిన పడి కాలు విరగడంతో ఆనారోగ్యంబారిన పడిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయం తెలుసుకున్న తోటి నేతలు, స్థానిక ప్రజలు ఆయనను ప్రతీ రోజూ పరామర్శిస్తు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. ఈ నేపద్యంలో శనివారం రాష్ట్ర కాపునాడు ఉపాద్యక్షుడు, వైకాపా నేత పొట్టిమూర్తి బాబురావును పరామర్శించి ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు. నియోజకవర్గంలోనే స్థానిక సమస్యలను క్షణాల్లో అధికారుల సమన్వయంతో పరిష్కరించి ఆదర్శ వార్డుగా జీవీయంసీ 48 వార్డు నిలవడం వెనుక బాబురావు సేవలే కారణమంటూ పొట్టిమూర్తి అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ప్రమాదానికిలోనైనా సమస్యలను మాత్రం ఇంటినుంచే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడంవెనుక బాబురావుకున్న తపనను ప్రజలు హర్షిస్తున్నారన్నారు. లాభాపేక్ష లేకుండా, నిస్వార్ధంగా ఎటువంటి రాజకీయాపేక్షలేకుండా ప్రజా సేవలో దూసుకుపోతున్న బాబురావును మనమందరం ఆదర్శగా తీసుకోవలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఏది ఏమైన బాబురావు త్వరగా కోలుకొని ప్రజల మద్యకు రావాలని, ఆయన మరిన్ని సేవలు అందించాలని, ఆయనకు ఆ భగవంతుడు శక్తిని ప్రసాదించాలని పొట్టిమూర్తి కోరారు.

## పాత్రికేయులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తాం

### అనపర్తి ఎమ్మెల్యే వినతిపై జిల్లా కలెక్టర్ హామీ



కాకినాడ/పెదపూడి: జిల్లాలోని పాత్రికేయులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి రుణాలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.మురళీధర్ రెడ్డి హామీ ఇచ్చారు. కాకినాడ కలెక్టరేట్‌లో శనివారం అనపర్తి ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి పెదపూడి ప్రెస్ క్లబ్ నాయకులతో కలిసి పాత్రికేయుల ఇళ్ల స్థలాల కై జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.అనపర్తి నియోజకవర్గం లోని పాత్రికేయులతో పాటు జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డా.సూర్యనారాయణ రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడానికి జీవో తీసుకురావడం జరిగిందని,జీవో ప్రకారం పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎమ్మెల్యే డా.సత్తి కలెక్టర్‌ను కోరారు.పెదపూడి మండలంలో పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అనువైన స్థలాన్ని గుర్తించడం జరిగిందని, ఆ స్థలంలో ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యుజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం కలెక్టర్‌కు వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.త్వరలోనే పాత్రికేయులు అందరికీ ఇళ్ల స్థలాలతో పాటు, ఇళ్లను నిర్మించుకోవడానికి రుణాలను కూడా మంజూరు చేస్తామని అనపర్తి ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో పాత్రికేయులకు కలెక్టర్ మురళీధర్ రెడ్డి హామీ ఇచ్చారు.పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ వివరించారు.






## ముంగర్ల పాలెంలో గ్రామసభ

గొలుగొండ: మంగర్లపాలెం గ్రామం లో గ్రామసభ ఆరే నరసింహారావు గ్రామసభ నిర్వహించారు వైయస్సార్ కిసాన్ ప్రియం భరోసా పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల జాబితాలను గ్రామ సభలో వినిపించారు అలాగే మిగిలిపోయిన టువంటి రైతన్న ఎవరైనా సరే గాని దరఖాస్తులు విఆర్ఓ లేక వాలంటీర్లకు ద్వారా ఇచ్చినట్లయితే అవి మరల వచ్చే నెల 15వ తారీఖున అందరికీ కిసాన్ పథకం వచ్చేలాగా చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్ఓ గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కట్ల ఉమాశంకర్ గణేష్‌కు ధన్యవాదాలు

గొలుగొండ: మండలంలో కాపు బలిజ ఒంటరి తెల్లగా కులస్తులకు బి సి డి ఇ కుల ధృవీకరణ పత్రము మంజూరు కోసం నర్సీపట్నం ఆర్డీవో తో నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమాశంకర్ గణేష్ 4 మండల తాసిల్దార్ లతో సమావేశం ఏర్పాటు చేసి తెలుగు బి సి డి కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం కోసం మండల అధికారులకు ఆదేశించారు గొలుగొండ మండలంలో తూర్పు కాపు మండల అధ్యక్షులు పత్తి రమణ మరియు కాపు కులస్తులు అందరూ కలిసి ఎమ్మెల్యే గణేష్ కి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మా మండలం తరపున తూర్పు కాపు సంఘం అందరూ కలిసి మీకు రుణపడి ఉంటామని ఆయన ఎమ్మెల్యే కి అభినందనలు తెలిపారు.

## గాంధీజీ గ్రామస్వరాజ్య లక్ష్య సాధనకు భాజపా కృషి

### - 9వేల మందికి పైగా పార్టీ సభ్యత్వాలు - 19 నుండి 24వ తేదీ వరకూ సంకల్ప యాత్ర

### బిజెపి పార్టీ సమన్వయకర్త రామ్‌కుమార్




రౌతులపూడి: గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్య లక్ష్యాన్ని సాధించేందుకు భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని ప్రత్తిపాడు శాసన సభ నియోజకవర్గం బిజెపి పార్టీ సమన్వయ కర్త చిలుకూరి రామ్ కుమార్ అన్నారు. శంఖవరం మండలం కత్తిపూడిలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుని సమావేశం లో అయన మాట్లాడారు మహాత్ముడు ఈ భారతీయ నేలపై నడయాడినన్ని రోజులూ గ్రామ స్వరాజ్యం, ఖాదీ గ్రామీణోద్యోగ్ కుటీర పరిశ్రమలు, సంపూర్ణ పారిశుధ్యం, స్వచ్ఛ్ భారత్, గ్రామాల స్వయం సమ ృద్ధి తదితర లక్ష్యాల సాధనకు కృషి చేయడంతో పాటు వాటి గురించే తరచూ ప్రజలతో మాట్లాడుతూ అవగాహన కల్పించేవారు అన్నారు.

ఇదే లక్ష్య సాధనతో కేంద్ర ప్రభుత్వం ప్రజాభివ ృద్ధి, సంక్షేమం కార్యక్రమాలతో ముందుకు సాగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు అత్యధికంగా 60% నిధులను విడుదల చేస్తుందని, స్వచ్ఛ్ భారత్ ను ప్రధాన ప్రాధాన్యతగా ప్రభుత్వం తీసుకున్నదని, అందులో భాగంగా దేశ వ్యాప్తంగా 10కోట్ల వ్యక్తిగత మరుగు దొడ్లను నిర్మించిందని రాంకుమార్ అన్నారు.

కాకినాడ పార్లమెంటరీ నియోజక వర్గంలో 19వ తేదీ నుండి 24వ తేదీ వరకూ సంకల్ప యాత్ర సాగుతుందని,దీనిలో భాగంగా రాజమహేంద్రవరంలోని ఇస్కాన్ సంస్థ స్వామిజీ పరవస్తు సత్య గోపీనాథ్ దాస్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో 20వ తేదీ మధ్యాహ్నం నుండి ప్రత్తిపాడు, యర్రవరం, ఏలేశ్వరం, లింగంపర్తి, చిన్న శంకర్లపూడి , పెద్ద శంకర్లపూడి, లంపకలోవ, ఉత్తరకంచి శరభవరం తదితర గ్రామాలలో ఈ యాత్ర జరుగుతుందన్నారు. తదుపరి 21న శంఖవరం మండలంలోని మండపం, కొండ గౌరంపేట, శంఖవరం, రౌతులపూడి మండలంలోని పారుపాక, కోడూరు, గిడజాం, రౌతులపూడి గ్రామాల మీదుగా తుని నియోజక వర్గంలోకి ఈ సంకల్ప యాత్ర చేరుకుంటుందని ఆయన వెల్లడించారు.

ఈ సంకల్ప యాత్ర కొనసాగే గ్రామాలకు సమీపంలోని 3 నుండి 4 గ్రామాలకు చెందిన ప్రజానీకం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఈ సంకల్ప యాత్ర లో భాగస్వాములు అవుతారని చిలుకూరి రామ్ కుమార్ వివరించారు.

ఇటీవల ఇటీవల దేశ వ్యాప్తంగా నిర్వహించిన పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమమైన "సభ్యత్వ పర్వ్" లో భాగంగా ప్రత్తిపాడు నియోజక వర్గంలో సుమారు 9వేల మందికి పైగా పార్టీ సభ్యత్వాలను స్వీకరించారని, వీరందరితో పాటు వీరికి మునుపు ఉన్న పార్టీ కార్యకర్తలందరికీ సంకల్ప యాత్ర విజయవంతానికి వ్యక్తిగత సమాచారం అందించామని, అలాగే ప్రజలలో కూడా విస్తృత ప్రచారాన్ని నిర్వహించామన్నారు. కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రజా సంకల్ప యాత్ర ముగించుకుని అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గంటా బాలుదొర, జిల్లా యువమోర్చా సభ్యులు అదట్రా శ్రీరామ్, మనడలశాఖ ప్రధాన కార్యదర్శులు పడాల నాగు, బాలపల్లి చక్రధర్, తవ్వల నగేష్, రీసు వీరబాబు, అప్పికొండ జోగిరాజు, దొంగబాబు తదితరులు పాల్గొన్నారు.




విఎంఆర్‌డి వుడా ఛిల్డ్రన్ ధియేటర్‌లో మహాత్మా గాంధీ బ్లడ్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విఎంఆర్‌డిఎ వుడా చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన తదితర వైద్య సిబ్బంది

## సత్యదేవుడ్ని దర్శించిన ఫారెస్ట్ చీఫ్ కాన్సర్వేటర్ ప్రదీప్ కుమార్

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని ఫారెస్ట్ చీఫ్ కాన్సర్ వేటర్ ప్రదీప్ కుమార్ మరియు ఇతర అధికారులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరికి ఆలయ మర్యాదలతో దేవస్థానం ఈవో వి.త్రినాధరావు ఘన స్వాగతం పలికారు.వీరికి దర్శనం అనంతరం వీరికి వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ గొల్లు.సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 23న ఓయూలో బహిరంగ సభ

హైదరాబాద్ : తెలంగాణ బంద్‌నకు పిలుపునిచ్చి తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సమ్మెను మరింత ఉధృతం చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలు, వామపక్షాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు శనివారం బంద్‌లో పాల్గొన్నాయి. చాలా చోట్ల నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలో ఆర్టీసీ జేఏసీ నాయకులు భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. జేఏసీ కన్వీనర్ అశ్వత్థామ రెడ్డి, కో కన్వీనర్ రాజిరెడ్డి ఇతర జేఏసీ నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**రాజకీయ జేసీతో భేటీ..**

రాజకీయ జేఏసీ నాయకులను కలవాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు నిర్ణయం తీసుకున్నారు. అలాగే, ఎంఐఎం నేతలనూ కలవాలని నిశ్చయించారు. అక్టోబర్ 23న ఉస్మానియా యూనివర్సిటీలో బహిరంగ సభ ఏర్పాటు చేయాలని జేఏసీ తీర్మానించింది. ఇక ధర్నా కార్యక్రమంలో గాయపడ్డ పోటు రంగారావుని ఆర్టీసీ జేఏసీ నేతలు కలిసి పరామర్శించనున్నారు. నేటితో ఆర్టీసీ కార్మికుల సమ్మె 15 వరోజుకు చేరిన సంగతి తెలిసిందే.

**బంద్ ప్రభుత్వానికి ఒక గుణపాఠం : అశ్వత్థామ రెడ్డి**

ఆర్టీసీ సమ్మెకు మద్దతుగా రాజకీయ పార్టీలు చేపట్టిన బంద్ సంపూర్ణం అయ్యింది. పోరాటాన్ని ఇలాగే కొనసాగించాలి. బంద్ ప్రభుత్వానికి ఒక గుణపాఠం. ప్రజాస్వామ్యం ఇబ్బందుల్లో పడింది. కాలయాపన మంచిది కాదు.

# రాష్ట్రానికి సాంస్కృతిక పునర్వైభవం

**- సంస్కృతి, సాహిత్య వేదికగా బీచ్ ఫెస్టివల్ - వ్యవసాయ శాఖా మంత్రి కురసాల కన్నబాబు**



కాకినాడ : రాష్ట్రానికి సాంస్కృతిక పునర్వైభవాన్ని తీసుకొని రావడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖామంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. శనివారం కాకినాడ లోని డి కన్వెన్షన్ హాలులో తూర్పు గోదావరి జిల్లా రచయిల సంఘం ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా సాహిత్య చరిత్ర గ్రంధావిష్కరణ కార్యక్రమంలో మంత్రి కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రానికి, రాష్ట్ర సంస్కృతికి, సాహిత్యానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ ప్రాధాన్యతను కాపాడుతూ భాషను, సంస్కతి, చరిత్రను భావితరాలకు తీసుకొని వెళ్ళడానికి అవసరమైన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. గోదావరి ప్రాంత చరిత్ర, నాగరికత,విద్య, సాహిత్య రంగాలలో ఎంతో ఘనత పొందిందన్నారు. ఇటువంటి సాహిత్య రంగానికి అవసరమైన ప్రోత్సాహం ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లా కేంద్రమైన కాకినాడలో సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు నిర్వహణకు అవసరమైన వేదికను రూపొందించుటకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. కాకినాడ బీచ్ ఫెస్టివల్ నిర్వహించే సంస్కృతికి తానూ గతంలో శాసన సభ్యునిగా

వున్నప్పుడు నాంది పలికానన్నారు. వచ్చే సంవత్సరం జనవరిలో నిర్వహించే కాకినాడ బీచ్ ఫెస్టివల్ లో సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చి జిల్లా సంస్కృతిని ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని కళలు, సాంప్రదాయాలను కాపాడడం కోసం అవసరమైన చర్యలు చేపడతామని, జిల్లా రచయిల సంఘం చేపట్టే సాహిత్య సమావేశాలకు పూర్తి సహకారం అందిస్తామని మంత్రి కన్నబాబు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా సాహిత్య చరిత్ర గ్రంధాన్నిల ఆవిష్కరించిన రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో సాంస్కృతిక కేంద్రాలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంగీకరించారన్నారు. 2020,జనవరి 11,12,13 తేదీల్లో నిర్వహించే కాకినాడ బీచ్ ఫెస్టివల్ సాహిత్య, సాంస్కృతిక వేదిక గా ఉంటుందన్నారు. ఈ పండుగలో సాహిత్యం మరియు కథల పై పోటీలు నిర్వహించి విజేతలకు మొదటి బహుమతికి 50,000/- , రెండవ బహుమతి రూ.30,000/-, మూడవ బహుమతి రూ.20,000/- చొప్పున అందజేస్తామన్నారు. తూర్పు గోదావరి జిల్లా సాహిత్య సంపద గొప్పదని, సాంస్కృతిక సేవలు అందించే వారు చిరకాలం నిలుస్తారన్నారు. రాష్ట్రంలో తెలుగు భాషకు ప్రాచీన వైభవం తీసుకురావడంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి చేశారన్నారు. తూర్పు గోదావరి జిల్లా సాహిత్య చరిత్ర ఇతర జిల్లాలకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ చరిత్ర గ్రంధాన్ని రూపొందించడంలో రటయిత చేసిన కృషిని యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అభినందించారు. సమావేశంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత మాట్లాడుతూ సాహిత్యం ద్వారా కవులు సమాజ సేవకు కృషి చేస్తున్నారన్నారు. సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా సంస్కృతి, సాహిత్యాలను భావి తరాలకు

తీసుకుని వెళ్ళడానికి ఈ గ్రంధం ఉపయోగపడుతుందన్నారు. రామచంద్రపురం శాసన సభ్యులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ తెలుగు సాహిత్య సంపదను సంరక్షించి భావి తరాలకు అందించాలన్నారు.జిల్లా సాంస్కృతిక , సాహిత్య చరిత్ర పరిశోధకులకు ఈ గ్రంధం ఉపయోగపడుతుందన్నారు. యంఎల్.సి. ఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల విభజన సమయంలో కోల్పోయిన పలు సాహిత్య, చరిత్రకు సంబంధించిన గ్రంధాలను తిరిగి పొంది, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా రచయితల సంఘం అధ్యక్షురాలు చిరంజీవినీ కుమారి మాట్లాడుతూ జిల్లా సంస్కృతి, సాహిత్యాలను మరింత అధ్యయనం చేసే విధంగా అందరి సహకారంతో మరొక గ్రంధాన్ని ఆవిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నన్నయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. సురేష్ వర్మ, సహితీవేత్త ప్రొ. చందు సుబ్బారావు, పెద్దఎత్తున సహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంధ ఆవిష్కరణలో భాగమైన సాహితీవేత్తలను మంత్రి కన్నబాబు, అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, చెల్లుబోయి న వేణుగోపాలకృష్ణలు సత్కరించారు.

## సుప్రీంకు వినతుల వెల్లువ

న్యూఢిల్లీ : అయోధ్య రామ జన్మ భూమి వివాదం కేసులో ప్రత్యామ్నాయ డిమాండ్లతో హిందూ, ముస్లిం పార్టీలు లిఖితపూర్వక వినతులను సుప్రీం కోర్టుకు శనివారం సమర్పించాయి. ఈ వినతులను సీలు వేసిన కవర్లలో పెట్టి అందజేశాయి. ఈ కేసును విచారిస్తున్న సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మౌల్డింగ్ ఆఫ్ రిలీఫ్ వినతులను సమర్పించేందుకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే.






# ఆరు ప్రాణాలు జలసమాధి

- కారు అద్దాలు తెరుచుకోలేదు
- మృతులంతా అంకుర హాస్పిటల్ సిబ్బంది
- సాగర్ కాల్వ నుంచి స్కార్పియో వెలికితీత
- ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది కృషి భేష్



సూర్యాపేట: ప్రమాదవశాత్తూ నాగార్జున సాగర్ ఎడుమ కాల్వలో దూసుకుపోయిన స్కార్పియో వాహనాన్ని ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది ఎనిమిది గంటల పాటు శ్రమించి శనివారం మధ్యాహ్నం వెలికితీశారు. కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలంలోని చాకిరాల వద్ద స్కార్పియో వాహహం అదుపు తప్పి కాల్వలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే. కాగా వెలికితీసిన వాహనంలోనే ఆరు మృతదేహాలు కూడా ఉండటంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా భోరున విలపించారు. దాంతో ఘటనా స్థలంలో తీవ్ర విషాదం నెలకొంది.

సాగర్ కాల్వ నుంచి వెలికితీసిన కారులో ఆరు మృతదేహాలు లభ్యమయ్యాయి. శుక్రవారం నాడు మిత్రుడి విహహానికి హాజరై తిరిగి వస్తుండగా సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం చాకిరాల వద్ద కారు అదుపుతప్పి ఎన్ఎస్పీ కాల్వలోకి దూసుకెళ్లింది. కారులోని ఆరుగురు వ్యక్తులు గల్లంతయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో కారు అద్దాలు తెరుచుకోకపోవడంతో యువకులు బయటికి రాలేకపోయినట్లు తెలిసింది. ఘటన గురించి తెలిసిన వెంటనే పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది. 18 గంటల శ్రమ అనంతరం క్రేన్ సాయంతో కాల్వలో పడిన కారును బయటకు తీశారు. గల్లంతైన ఆరుగురు మృతి చెందారు. వీరి మృతదేహాలు కారులోనే లభ్యమయ్యాయి. చాకిరాలలో శుక్రవారం జరిగిన వివాహానికి వరుడి మిత్రులు 11 మంది హైదరాబాద్ నుంచి రెండు కార్లలో వచ్చారు. ఊరేగింపు అనంతరం రాత్రి 7.30 గంటలకు బయల్దేరారు. ఈ క్రమంలో ముందువెళ్తున్న స్కార్పియో వాహనం మలుపు వద్ద కాల్వలోకి దూసుకెళ్లింది. వెనుక మరో వాహనంలో వస్తున్న మిత్రులు గమనించి కేకలు వేస్తూ ఫోన్లలో సమాచారం ఇవ్వడంతో 108 వాహనంతో పాటు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కాల్వలో గల్లంతైన వారంతా సికింద్రాబాద్ ఏఎస్‌రావునగర్‌లోని సైనిక్‌పురి అంకుర హాస్పిటల్ సిబ్బందిగా సమాచారం. మృతులను అబ్దుల్ అజీజ్ (వైజాగ్), జిన్సన్ (కేరళ), రాజేశ్, సంతోష్ (హైదరాబాద్), పవన్, నగేష్ (మల్కాజిగిరి)గా గుర్తించారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులు

- నియోజక వర్గానికి 15 కోట్ల రూపాయలు
- నవంబరు 1 నుండి పనులు ప్రారంభం
- రాష్ట్ర పర్యాటక శాఖమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నంః జిల్లాలోని నియోజక వర్గానికి 15 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖమంత్రి ముత్తశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గానికి 15 కోట్ల రూపాయల కేటాయించిన నిధులను గ్రామాల్లో ఎక్కడైతే గ్రామ సచివాలయ భవనాలు పూర్తిగా లేవో అక్కడ గ్రామ సచివాలయ భవనాలు నిర్మించాలని, త్రాగునీరు లేని గ్రామాలకు త్రాగునీరు కల్పన, కాలువలు, సి.సి. రోడ్లు నిర్మాణం వంటి మౌళిక వసతులు చేపట్టాలన్నారు. ఆయా నియోజక వర్గాల శాసన సభ్యులతో పనులు ఎక్కడ చేపట్టాలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అనంతరం ప్రతిపాదనలు తయారు చేసి టెండర్లు పిలిచి నవంబరు 1 వ తేది నుండి పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభించి జనవరి నాటికి పనులు పూర్తిచేసి జనవరి నెలలోనే స్థానిక శాసన సభ్యులతో ప్రారంభోత్సవాలు జరపాలన్నారు. జివియంసిలోని నియోజక వర్గాలకు 200 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని, యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని, అత్యవసరమైన పనులను ఆయా నియోజక వర్గాల్లో తాను లేదా శాసన సభ్యులు శంఖుస్థాపన చేస్తారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుపై ఇంత వరకు దృష్టి సారించడమైనదని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కాలువలు, తాగునీరు, సి.సి. రోడ్లు వంటి మౌళిక వసతులు కల్పించడానికి ముఖ్యమంత్రి సిద్దంగా ఉన్నారని చెప్పారు. 1,86,000 మంది గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారని, వారికి శిక్షణ కూడా ఇస్తున్నట్లు చెప్పారు. డిశంబరు నాటికి అన్ని గ్రామాల్లో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి జనవరి నెల నుండి పూర్తి స్థాయిలో పనిచేస్తాయన్నారు. రాష్ట్రలోని 13 జిల్లాల్లో విశాఖపట్నం జిల్లాను అభివృద్ధి, సంక్షేమాల్లో రాష్ట్రంలో నంబర్ 1గా చేయాలనే కృషి చేస్తున్నట్లు చెప్పారు. జి.వి.యం.సి. పరిధిలో పనులు వేగవంతం చేయమని కమీషనర్ కు చెప్పినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డా. బి.వి. సత్యవతి, పెందుర్తి శాసన సభ్యులు అన్నపురెడ్డి అదీప్ రాజ్, డ్వామా ప్రాజెక్టు డైరక్టర్ సందీప్, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, జడ్పి సిఇఓ రమణమూర్తి, డిపిఓ కృష్ణకుమారి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ రవి కుమార్, పంచాయితీరాజ్ ఎస్ఇ రవీంద్ర రెడ్డి, ఇఇలు, డి.ఇ.లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయండి

**ఏయూ సహకారం సంఘంలో ముళ్లపూడి సుబ్బారావు విగ్రహావిష్కరణ .. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఆంధ్ర విశ్వకళాపరిషత్ః ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు పనిచేయాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఉదయం ఏయూ సహకారం సంఘం ప్రాంగణంలో సంస్థ వ్యవస్థాపకులు ముళ్లపూడి సుబ్బారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ నేడు వేలాది మంది ఉద్యోగులకు ఎంతో ఉపయుక్తంగా సహకార సంఘం నిలుస్తోందన్నారు. దూరదృష్టిలో ముళ్లపూడి సుబ్బారావు ఏర్పాటు చేసిన సంస్థ నేడు విస్తరించి తన సేవలను విస్తృతం చేయడం అభినందనీయమన్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. ఉద్యోగులు సైతం ఇదే విధానంలో ప్రజలకు చేరువ అవుతూ, తమ సేవలను అందిచాలన్నారు.

విశ్వవిద్యాలయం పరంగా విద్యార్థులకు విలువలతో కూడిన, ఉన్నత ఆశయాలతో మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి భిన్నంగా రాజకీయ దురుద్దేశంతో విధులను సరిగా నిర్వర్తించకుండా, నిరాధారమైన,. ప్రభుత్వ వ్యతిరేకంగా వాట్సాప్ సందేశాలు కొంతమంది పంపిస్తుండటం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఇటువంటి వ్యక్తులు ఇప్పటికైనా తమ విధివిధానాలను మార్చుకుని వర్సిటీ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ప్రజల చెల్లించే పన్నుల నుంచి వేతనాలు పొందుతున్న ఉద్యోగులంతా ప్రజలు గర్వపడే విధంగా తమ విధులను నిర్వర్తించడం ఎంతో అవసరమన్నారు.

సంఘం అద్యక్షుడు డాక్టర్ పేటేటి ప్రేమానందం మాట్లాడుతూ బ్యాంకుల నుంచి రుణాలు సరిగా రాని రోజుల్లో ముళ్లపూడి సుబ్బారావు ఎంతో చొరవ తీసుకుని 1965లో సంస్థను ప్రారంభించారన్నారు. నేడు సమర్ధవంతంగా నిర్వహణ జరుపుతూ వర్సిటీ ఉద్యోగులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు.

కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సంస్థ డైరెక్టర్లు ఎం.తాతారావు, సి.హెచ్ లక్ష్మణ బాబు, డి.శ్రీనివాస్, ఎన్.ఎం యుగంధర్, గోవింద్, రాంబాబు, వెంకట క్రిష్ణ, దుర్గా ప్రసాద్, అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నెలపాలెంలో మెగారక్తదాన శిబిరం

*- రక్తదాన శిబిరానికి విశేష స్పందన -సీపీ ఆర్కే మీనా చేతులు మీదగా ప్రారంభం*



పరవాడ: పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో బాగంగా శనివారము పరవాడ మండలము వెన్నెల పాలెంలో గల కళ్యాణ మండపంలో పరవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ విష్ణు అద్వర్యంలో ఎన్టీఅర్ ట్రస్టు సహకారముతో రక్తదాన శిభరాన్ని ఏర్పాటుచేసారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగానగరపోలీసు కమీషనర్ అర్ .కె.మీనాహజరై అయన చేతులు మీదగా ప్రారంబించారు. అనంతరము అయన మాట్లడుతూ అన్నిదానాలు కన్నా రక్తదానం ఏంతో మిన్న అని అన్నారు. అమరలైన పోలీసులు జ్ఞాపకార్ధము అక్టోబర్ 15నుండి 21తేది వరుకుపోలీసు అమరవీరుల వారత్సోవములు జరుపు కుంటామనీ అన్నారు. విది నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరులుకు జోహర్లు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మారణ వారోత్సవములు బాగంగా ఈమెగా రక్తదాన శిభరాన్ని ఏర్పాటుచేసామనీ తెలిపారు. ఈరక్తదాన శిభరములో పోలీసులుతోపాటు ఎన్టీపిసి సిఎస్ ఎఫ్ ,రాంఖీ, లారస్ , వసుధ, విష్ణు, పార్మజల్ ,మైలాన్ తదితర పార్మ కంపెనీల్లో గల ఉద్యోగులు స్వచ్ఛందంగా ఈ రక్తదాన శిభరములో పోల్గొనీ రక్తదానం చేసారు అని తెలిపారు.రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడుకోవచ్చు అని అన్నారు.ఈరక్తదాన రక్తదానం ప్రాణాదానం తో సమానము అన్నారు.అలాగే రక్తదానం చేసినవారికి పరిశ్రమల అధినేతలకు రక్తదాన పత్రాలను అందజేసారు.ఈరక్తదాన శిభరానికి విశేషస్పందన లభించిందిఅనిఈసందర్భంగా అయన అన్నారు. ఈ కార్యక్రమం లో డీసీపీ-2 ఉదయ్ భాస్కర్ ,రాంకీ సిఇఓ లాల్ కృష్ణ , లారస్ వైస్ ప్రెసిడెంట్ నరిసింహరావు ,విష్ణు కెమికల్సె కమలాకర్ ,లారస్ జీఎమ్ బోడేపూడిరామకృష్ణ, ట్రాఫిక్ సిఐ బంగారుపాప,లాఅండ్ అర్డర్ ఎస్ ఐ లు గోపి, రంజిత్ ,ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ, క్రైం ఎస్ ఐ బి.రామణయ్య, వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు,ఎఫ్ సి ఐ మెంబర్ పైల సన్యాశిరాజు, బండారురామారావు, పెదిశెట్టి శేఖర్ ,వెన్నెలసన్యాశిరావు ,బొద్దపుచిన్నారావు, జూనియర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com